తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

ఎడిటర్: గడ్డం నాగరాజు గౌడ్

94949 23460



https://epaper.tharangalu.in

RNI. TELTEL / 2022 / 83463

జాతీయ దిన ప్రతిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శనివారం
29 ఆగస్టు 2026
సంపుటి 03
సంచిక 320
పేజీలు 8
వెల రూ.5.00

Published From : Hyderabad,Circulated:Telangana,Andhrapradesh

Epaper: www.tharangalu.in.com





## కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనా వైఫల్యాలపై పోరుబాట

- సెప్టెంబర్ 2 నుంచి 10వరకు ప్రత్యేక నిరసనలు
- బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు కేటీఆర్ పిలుపు

హైదరాబాద్, ఆగస్టు 28 కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తోందని, దాని వెయ్యిరోజుల పాలనా వైఫల్యాలపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పోరుబాట చేపడతామని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. సెప్టెంబర్ 2 నుంచి 10 వరకు రాష్ట్రవ్యాప్తంగా రోజువారీ ప్రత్యేక నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం బీఆర్ఎస్ ముఖ్యనేతలు, రాష్ట్ర కార్యవర్గంతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో కేటీఆర్ మాట్లాడారు. ఈ వారం రోజుల పోరాటానికి ముందు సెప్టెంబర్ 1న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ తరఫున ప్రత్యేక 'చార్జ్‌షీట్' విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. ఈ నిరసన కార్యక్రమాల్లో భాగంగా మొదటి రోజున ఆరు గ్యారంటీల వైఫల్యంపై ధర్నాలు, ఫ్లెక్సీల ప్రదర్శనతో పాటు ప్రతి ఇంటికీ 'బాకీ కార్డులు' పంపిణీ చేయనున్నారు. ఆ మరుసటి రోజు అన్ని నియోజకవర్గాల్లో రైతు సదస్సులు నిర్వహించడంతో పాటు, హైదరాబాద్‌లో 22ఏ నిషేధిత

మిగతా 2వ పేజిలో..



## ముఖ్యమంత్రికి రాఖీలు కట్టిన మహిళా మంత్రులు

- వివాదాల తరవాత తొలిసారి సిఎం ఇంటికి కొండా సురేఖ
- సిఎంకు ఆడబిడ్డల ఆశీర్వాదాలు ఉండాలని వ్యాఖ్య
- సిఎంకు రాఖీలు కట్టిన బ్రహ్మకుమారీలు, మహిళా కానిస్టేబుల్స్

హైదరాబాద్,ఆగస్ట్28 రక్షా బంధన్ సందర్భంగా అపూర్వ సన్నివేశం ఆవిష్కృతం అయ్యింది.మంత్రులు కొండా సురేఖ, సీతక్కలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాసానికి వెళ్లి రేవంత్‌కు రాఖీ కట్టారు. సిఎం కుటుంబ సభ్యులు సమక్షంలో వీరిద్దరు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు. పరకాల వివాదం తర్వాత కొండా సురేఖ.. సీఎం నివాసానికి వెళ్లడం ఇదే తొలిసారి. సీఎంతో భేటీ అనంతరం కొండా సురేఖ మీడియాతో మాట్లాడకుండానే అక్కడి నుంచి వెళ్లి పోయారు. సీఎం రేవంత్‌రెడ్డికి బంగారు రాఖీ కట్టిన తర్వాత.. ఆమె నివాసంలో కొండా సురేఖ మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డికి మూడోసారి రాఖీ కట్టా. నేను అందరికీ సోదరినే. పండుగ వాతావరణంలో ఎలాంటి రాజకీయ వ్యాఖ్యలు చేయను. ముఖ్యమంత్రికి మహిళల అండ ఎప్పుడూ ఉంటుంది. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే శక్తి ఆయనకు

మిగతా 2వ పేజిలో..

# చిన్నోడు తీసిన డ్రాలో కుటుంబానికి లక్కీ

- అదే కుటుంబానికి తగిలిన లక్కీడ్రా
- ఎక్స్‌లో పోస్ట్ చేసిన మంత్రి పొంగులేటి



హైదరాబాద్,ఆగస్ట్28 హైదరా బాద్‌లోని క్యూర్ పరిధిలో తెలంగాణ ప్రభుత్వం నిర్మించనున్న ఇందిరమ్మ టవర్స్‌లో ప్లాట్ల కేటాయింపునకు లక్కీడ్రా ప్రారంభమైంది. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని మైలార్ దేవుపల్లి లక్ష్మీగూడలో ఆసక్తికర సన్నివేశం చోటుచేసు కుంది. లక్కీ డ్రా టోకెన్‌ను ఓ బాలుడితో తీయించగా.. ఆ చిన్నోడి కుటుంబానికే ఇల్లు వరించడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. ఈ వీడియోను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. 'పేదల సొంతింటి కల తీర్చాలనే ఈ ప్రభుత్వ సంకల్పానికి, దేవుడి ఆశీస్సులు తోడైనట్టు చిన్నోడు తీసిన లక్కీ డ్రాలో వారి కుటుంబానికే (జరపుల లక్ష్మి) టోకెన్ రావడం తమ అందరినీ ఆనందానికి, ఆశ్చర్యానికి గురిచేసిందని మంత్రి పేర్కొన్నారు. ఇలాంటి సందర్భాలు చాలా అరుదు. చిన్న పిల్లలు దేవుళ్లతో సమానం. చిన్నారులు స్వచ్ఛమైన మనసు కలిగినవారు. ఆ దేవుడి ఆశీర్వాదం, ప్రభుత్వ సహకా రంతో వారి కల నేరవేరుతున్నందున ఆ కుటుంబం సొంతింటిలో జీవితాంతం చల్లగా బతకాలని, ఆ ఆడబిడ్డను ఆశీర్వదించాను' అని పేర్కొంటూ వీడియోను షేర్ చేశారు. మరోవైపు, నేటి నుంచి ఈ నెల 31వ తేదీ వరకు 16 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సుమారు 8 వేల ఎ÷-లాట్లకు లక్కీడ్రా నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. రోజుకు నాలుగు నియోజకవర్గాల చొప్పున ఈ పక్రియ కొనసాగుతుందని చెప్పారు. ప్రతి నియోజకవర్గంలో 480 ఎ÷-లాట్లకు 600 మంది లబ్దిదారులను లక్కీడ్రా ద్వారా ఎంపిక చేస్తామని, అనంతరం అధికారులు క్షేత్రస్థాయిలో తుది పరిశీలన చేస్తారన్నారు. వీరిలో ఎవరైనా అనర్హులుగా తేలితే మిగిలిన 120 మందిలోని

మిగతా 2వ పేజిలో..

## కోడిపందాలను చట్టబద్ధం చేయలేం




- జంతు సంరక్షణలో పక్షులు కూడా భాగమే
- కోడి పందాలను సాంస్కృతిక వారసత్వంగా గుర్తించలేం
- సినిమాలు, ఆచారాలు చూపి..పందాలను నడపడం సాధ్యం కాదు
- మద్రాస్ హైకోర్టు మధురై బెంచ్ స్పష్టీకరణ

2వ పేజిలో..



## బంగారం మైనింగ్ లో హట్టి- సింగరేణి జతకట్టాలి

- భవిష్యత్తు ప్రాజెక్టుల్లో కలిసి పనిచేయాలి
- సింగరేణి అధికారులకు భట్టి విక్రమార్క దిశా నిర్ధేశం
- హట్టి, యుటీ బంగారు గనులలో భట్టి విస్తృత పర్యటన

2వ పేజిలో..



## కర్నాటకలో మరోమారు తప్పకున్న మంత్రి

- వాల్మీకి కుంభకోణం కేసులో నాగేంద్ర రెండోసారి రాజీనామా

బెంగళూరు,ఆగస్ట్28: కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. వాల్మీకి కుంభకోణ ఆరోపణలపై ఆ పార్టీ నేత బి.నాగేంద్ర తన మంత్రి పదవికి రాజీనామా చేశారు. గతంలోనూ ఇవే ఆరోపణలపై ఆయన పదవి నుంచి తప్పుకొన్నారు. డీకే శివకుమార్ సీఎంగా బాధ్యతల చేపట్టిన తర్వాత మంత్రివర్గంలో చేరిన నాగేంద్ర.. విపక్షాల అవినీతి ఆరోపణల వేళ మరోసారి మంత్రి పదవికి రాజీనామా చేయాల్సి

మిగతా 2వ పేజిలో..

## అమెరికాలో తెలుగు యువతి హత్య

- ఆగ్రాలో నిందితుడి పట్టివేత
- అమెరికాకు అప్పగించనున్న పోలీసులు

న్యూఢిల్లీ,ఆగస్ట్28: అమెరికాలో సంచలనం సృష్టించిన హైదరాబాద్ యువతి నిఖిత గోదిశాల (27) హత్య కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. హత్య కేసు నిందితుడు, ఆమె మాజీ రూమ్‌మేట్ అర్జున్ శర్మ (26)ను హైదరాబాద్ పోలీసులు ఆగ్రాలో అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఢిల్లీలోని పాటియాలా హౌస్ కోర్టులో ప్రవేశపెట్టగా రిమాండ్ విధించింది. ఈ హత్య కేసులో భాగంగా ఇప్పటికే నిందితుడిపై అమెరికా పోలీసులు అరెస్ట్ వారెంట్ జారీ చేశారు. దీంతో ప్రస్తుతం అమెరికా అధికారులకు అర్జున్ శర్మను అప్పగించే పక్రియ కొనసాగుతోంది. హైదరాబాద్‌కు చెందిన నిఖిత గోదిశాల అమెరికాలోని మేరీల్యాండ్‌లోని ఎల్లికాట్ సిటీలో ఉద్యోగం చేస్తోంది. ఆమె కనిపించడం లేదంటూ జనవరి 2న ఫిర్యాదు అందడంతో హోవర్డ్ కౌంటీ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మేరీల్యాండ్‌లోని అర్జున్ శర్మ అపార్ట్‌మెంట్‌లో నిఖిత మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. ఆమె శరీరంపై కత్తిపోట్లు ఉన్నట్లు

మిగతా 2వ పేజిలో..

## అర్హులందరికీ ఇళ్లు కేటాయిస్తాం

2వ పేజిలో..

# ముఖ్యమంత్రికి రాఖీలు కట్టిన మహిళా మంత్రులు

ఇవ్వాలని దేవుడిని కోరుకున్నా. ఆడబిడ్డల ఆశీర్వాదాలు సీఎంకు ఎప్పుడూ ఉండాలని కోరుకున్నానని తెలిపారు. ఇటీవల.. ములుగు, పరకాలలో జరిగిన కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. అయితే ఈ కార్యక్రమాల్లో వరంగల్ జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తోన్న కొండా సురేఖ పాల్గొనలేదు. ముఖ్యమంత్రి పర్యటనలో స్థానిక మంత్రి పాల్గొనకపోవడం చర్చనీయాంశమైంది. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిని మంత్రి కొండా సురేఖ తీవ్ర స్థాయిలో వ్యతిరేకిస్తున్నారు. తమ వర్గీయులను అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపణలు చేశారు. మరోవైపు పరకాల బహిరంగ సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి వచ్చే ఎన్నికల్లో రేవూరి ప్రకాశ్‌రెడ్డిని భారీ ఆధిక్యతతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వచ్చే ఎన్నికల్లో రేవూరే అభ్యర్థి అన్న సంకేతం ఇచ్చినట్లయ్యింది. ఇది జరిగిన మరుసటి రోజే కొండా సురేఖ కుమార్తె పరకాల నియోజకవర్గంలోని గీసుకొండలో సభ ఏర్పాటు చేసి ముఖ్యమంత్రిపైన, స్థానిక ఎమ్మెల్యేపైన తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేయడంతో పాటు వచ్చే ఎన్నికల్లో ఇక్కడి నుంచి పోటీచేస్తానని చెప్పారు. సుస్మిత చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ అధిష్ఠానం కూడా సీరియస్‌గా తీసుకొన్నట్లు సమాచారం. నేరుగా ముఖ్యమంత్రి పై చేసిన విమర్శలు, ఆరోపణలు కాంగ్రెస్‌లో తీవ్ర స్థాయిలో చర్చనీయాంశంగా మారాయి. ఈ వ్యవహారంలో పీసీసీ క్రమశిక్షణా కమిటీ మంత్రి కొండా సురేఖకు నోటీసు ఇవ్వగా, కుమార్తె చేసిన ఆరోపణలకు తానెలా బాధ్యురాలిని అవుతానని సమాధానం ఇచ్చారు. క్రమశిక్షణా రాహిత్యంగా భావించి నోటీసులివ్వడంతోనే పరిమితం కాకుండా చర్యలకు కూడా ఉపక్రమించే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈ క్రమంలో సీఎం నివాసానికి కొండా సురేఖ వెళ్లడం చర్చనీయాంశంగా మారింది. ఇదిలావుంటే బ్రహ్మకుమారీలు, హోంగార్డులు, మహిళా కానిస్టేబుళ్లు కూడా సిఎం రేవంత్ రెడ్డికి రాఖీలు కట్టారు. వారి పట్ల సిఎం రేవంత్ వాత్సత్యం ప్రకటించారు.

## చిన్నోడు తీసిన డ్రాలో కుటుంబానికి లక్కీ

అర్హులకు అవకాశం కల్పిస్తామని చెప్పారు. క్యూర్ పరిధిలో తొలి విడతగా లక్ష ఇళ్ల నిర్మాణాన్ని లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి పొంగులేటి తెలిపారు. మరో నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల్లో స్థలాల గుర్తింపు ప్రక్రియ పూర్తయిందని, ఆయా నియోజకవర్గాల్లో ఇందిరమ్మ ఇళ్ల కోసం సెప్టెంబర్ 3వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని వెల్లడించారు.

## అర్హులందరికీ ఇళ్లు కేటాయిస్తాం

### లక్కీడ్రా కార్యక్రమంలో మంత్రి పొంగులేటి

హైదరాబాద్,ఆగస్ట్28: క్యూర్ పరిధిలోని ఇందిరమ్మ ఇళ్లలో ప్లాట్లను లాటరీ ద్వారా లబ్దిదారులకు కేటాయిస్తున్నారు. మొదటి దఫాలో 7,350 ఇందిరమ్మ ఇళ్లను అర్హులకు అందించనున్న ప్రభుత్వం కుత్బుల్లాపూర్, కంటోన్మెంట్, రాజేంద్రనగర్, నాంపల్లి నియోజకవర్గాల్లో లక్కీ డ్రా నిర్వహించింది. శుక్రవారం నాంపల్లి నియోజకవర్గంలోని లక్కీడ్రాలో పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి.. అర్హులైన పేదలందరికీ నిష్పక్షపాతంగా ఇళ్లు ఇస్తున్నామని తెలిపారు. పేదల ఆత్మగౌరవానికి చిహ్నంగా రూ. వందల కోట్లు ధర పలికే భూముల్లోనూ ఇళ్లు నిర్మించి ఇస్తామన్నారు. మొదటివిడతలో కులం, మతం, పార్టీ చూడకుండా అర్హులందరికీ ఇళ్లు ఇచ్చామని, మరో 10 రోజుల్లో రెండో విడత జాబితా విడుదల చేస్తామన్నారు. 16 నియోజకవర్గాల్లో స్థలాలు సేకరించి టెండర్లు పూర్తిచేశామన్నారు. రెండు, మూడు రోజుల్లో టవర్ల నిర్మాణం ప్రారంభిస్తామని మంత్రి తెలిపారు. ఇళ్ల రిజిస్ట్రేషన్‌కు ఎలాంటి ఛార్జీలు వసూలు చేయట్లేదన్నారు. పదేళ్ల తర్వాత ఇంటిని అమ్ముకునే హక్కు లబ్దిదారులకు ఉందన్నారు. రిజిస్ట్రేషన్ పూర్తయిన తర్వాత ఇంటిని తాకట్టు పెట్టుకునేందుకు అనుమతి ఇవ్వనున్నట్లు తెలిపారు.

## పీజీ వైద్యులను 24 గంటలకు మించి డ్యూటీ చేయించకూడదు

- నైట్ డ్యూటీ తర్వాత మరుసటి రోజు తప్పనిసరిగా సెలవు
- వారానికి ఒక రోజు పూర్తి సెలవు ఇవ్వాలి
- పూర్వ ఉత్తర్వులను ఖచ్చితంగా అమలు చేయాలని స్పష్టం చేసిన డీఎంఈ డాక్టర్ విష్ణువర్ధన్
- లేకుంటే ప్రిన్సిపాళ్లు, సూపరింటెండెంట్లపై చర్యలు

అమరావతి, ఆగస్టు 28 : ప్రభుత్వ వైద్య కళాశాలలు, బోధనాసుపత్రుల్లో పీజీ వైద్య విద్యార్థుల విధుల నిర్వహణ, డ్యూటీ రోస్టర్లు, సెలవుల విషయంలో ఇప్పటికే అమలులో ఉన్న ఉత్తర్వులను కచ్చితంగా పాటించాలని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) డాక్టర్ విష్ణువర్ధన్ స్పష్టం చేశారు. ఈ మేరకు అన్ని ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రిన్సిపాళు, బోధనాసుపత్రుల సూపరింటెండెంట్లకు ఆదేశాలు జారీ చేశారు. పీజీ వైద్య విద్యార్థులతో వరుసగా 24 గంటలకు మించి డ్యూటీ చేయించకూడదని, వారానికి 74 గంటలకు మించి విధులు కేటాయించరాదని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. ప్రతి పీజీ విద్యార్థికి వారానికి ఒక పూర్తి రోజు సెలవు తప్పనిసరిగా ఇవ్వాలని పేర్కొన్నారు. పీజీ వైద్య విద్యార్థుల పని గంటలు, డ్యూటీ రోస్టర్లు, సెలవులు, ఆరోగ్యం, సంక్షేమానికి సంబంధించి పలు మార్గదర్శకాలను జారీ చేశారు. ఇందులో ఎన్ఎంసి మార్గదర్శకాలు, టాస్క్ ఫోర్స్ సిఫార్సుల అమలు, ప్రాధాన్యం గురించి వివరించారు.

రాత్రి డ్యూటీ చేసిన పీజీ విద్యార్థికి మరుసటి రోజు తప్పనిసరిగా సెలవు ఇవ్వాలని స్పష్టం చేశారు. ఈ వివరాలను డ్యూటీ రోస్టర్‌లో నమోదు చేయాలి. అవసరాన్ని బట్టి 24 గంటలు లేదా 10 గంటల షిఫ్టుల్లో డ్యూటీ రోస్టర్లను రూపొందించవచ్చు. సాధారణ పని దినాల్లో కనీసం 30 నిమిషాల లంచ్ బ్రేక్, నైట్ డ్యూటీలో కనీసం 30 నిమిషాల డిన్నర్ బ్రేక్ ఇవ్వాలి. భోజన విరామ సమయాన్ని డ్యూటీ గంటల్లో కలపకూడదని ఆదేశించారు. పీజీ వైద్య విద్యార్థుల డ్యూటీ రోస్టర్లను రూపొందించేటప్పుడు ప్రతి విద్యార్థికి రోజుకు 7,8 గంటల నిద్రకు అవకాశం ఉండేలా చూడాలని సూచించారు. విద్యార్థుల కోసం కౌన్సెలింగ్, టైమ్ మేనేజ్‌మెంట్, స్ట్రెస్ మేనేజ్‌మెంట్ కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి పీజీ విద్యార్థికి సంవత్సరానికి 20 రోజుల పెయిడ్ క్యాజువల్ లీవులు, 5 రోజుల అకడమిక్ లీవులు, 52 వారాంతపు సెలవులు ఉంటాయని స్పష్టం చేశారు. వారాంతపు సెలవులను ఇతర సెలవులతో సర్దుబాటు చేయకూడదని పేర్కొన్నారు. ప్రతి విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్ లేదా అంతకంటే పైస్థాయి అధికారిని పీజీ రిజిస్ట్రార్‌గా నియమించాలని ఆదేశించారు.

## బాలిక ఆరోగ్యంపై మంత్రి ఆరా

ఖమ్మం బాలికను పరామర్శించిన మంత్రి పొంగులేటి

హైదరాబాద్,ఆగస్ట్28: ఖమ్మం జిల్లాలో దారుణ ఘటనకు గురై నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలికను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం పరామర్శించారు. బాలిక ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్న మంత్రి, అందుతున్న చికిత్సపై ఆరా తీశారు. బాలికకు మెరుగైన వైద్యం అందించి, త్వరగా కోలుకునేలా అన్ని చర్యలు తీసుకోవాలని వైద్యులను కోరారు.

# కోడిపందాలను చట్టబద్ధం చేయలేం

చెన్నై,ఆగస్ట్28:కోడిపందేలపై మద్రాస్ హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఈ పందేలు నిర్వహించడం చట్టపరిధిలో పూర్తిగా నిషేధమని మద్రాస్ హైకోర్టు మధురై బెంచ్ స్పష్టం చేసింది. గతంలో అనుమతులిస్తూ ఇచ్చిన ఉత్తర్వులు చట్టపరంగా చెల్లవని జస్టిస్ జి.ఆర్. స్వామినాథన్ వ్యాఖ్యానించారు. కోడిపందేల నిర్వహణ పౌరుల ప్రాథమిక హక్కు కాదని తేల్చిచెప్పారు. జంతు హింస నిరోధక చట్టం–1960 ప్రకారం కోడిపందేలు తీవ్ర నేరమని జస్టిస్ జి.ఆర్. స్వామినాథన్ అభిప్రాయపడ్డారు. 'రిట్ ఆఫ్ మాండమస్' కింద అనుమతులు జారీ చేయలేమని తేల్చిచెప్పారు. కోడిపందేలకు 'సంస్కృతి' హోదా ఇవ్వలేమని పేర్కొన్నారు. సినిమాలు, ఆచారాల్లో ప్రసిద్ధి చెందినంత మాత్రాన ఈ పందేలను సాంస్కృతిక క్రీడగా గుర్తించలేమని తెలిపారు. జల్లికట్టు తరహాలో ప్రత్యేక చట్టసవరణ లేనంతవరకు మినహాయింపులు ఇవ్వలేమని స్పష్టం చేశారు. కత్తులు కట్టకపోయినా పందేలు నేరమేనని చెప్పుకొచ్చారు. కత్తులు లేవనే సాకుతో ఈ పందేలకు అనుమతి కోరిన పిటిషన్‌ను కొట్టివేస్తున్నట్లు తెలిపారు. జంతు సంక్షేమ చట్టంలో 'పక్షులు' కూడా భాగమేనని స్పష్టం చేశారు. జల్లికట్టు లాగా ప్రత్యేక చట్టసవరణ తీసుకువస్తేనే మినహాయింపు దక్కుతుందని జస్టిస్ జి.ఆర్. స్వామినాథన్ స్పష్టం చేశారు. గతంలో కోడిపందేలకు అనుమతిస్తూ ఇచ్చిన ఉత్తర్వులు చట్టవిరుద్ధమని జస్టిస్ జి.ఆర్. స్వామినాథన్ వ్యాఖ్యానించారు. గత తీర్పులను భవిష్యత్తు కేసుల్లో నిదర్శనంగా పరిగణించరాదని తెలిపారు. ఆయా షరతులతో కోడిపందేలకు అనుమతి ఇచ్చిన పాత ఉత్తర్వులపై రివ్యూ పిటిషన్‌లో కీలక తీర్పు వెల్లడించారు. కత్తులు కట్టకుండా నిర్వహించినా కోడిపందేలకు చట్టబద్ధత లేదని స్పష్టం చేశారు. పక్షులకు గాయాలు కాకుండా చూడాలనే షరతులతో ఇచ్చిన పాత అనుమతులు కూడా చట్టానికి విరుద్ధమేనని తెలిపారు. జంతు హింస నిరోధక చట్టంలోని నిబంధనలను ఉల్లంఘించి ఈ పందేలకు అనుమతి ఇవ్వలేమని అన్నారు. కోడిపందేలకు అనుమతి ఇచ్చిన గత డివిజన్ బెంచ్ ఉత్తర్వులు 'పూర్తిగా అనవసరం' అని వ్యాఖ్యానించారు. తంజావూరు జిల్లా కలెక్టర్ దాఖలు చేసిన రివిజన్ పిటిషన్‌కు మద్రాస్ హైకోర్టు అనుకూల తీర్పు ఇచ్చింది.

# కర్నాటకలో మరోమారు తప్పుకున్న మంత్రి

వచ్చింది. తన రాజీనామా నిర్ణయాన్ని ప్రకటిస్తూ మీడియా ముందు ఒకింత భావోద్వేగానికి గురయ్యారు. మహర్షి వాల్మీకి షెడ్యూల్డ్ తెగల అభివృద్ధి కార్పొరేషన్‌లో అకౌంట్స్ సూపరింటెండెంట్‌గా పనిచేసిన పి.చంద్రశేఖరన్ 2024 మే నెలలో ఆత్మహత్య చేసుకున్నారు. కార్పొరేషన్ నిధుల దుర్వినియోగం జరిగిందని ఆరోపిస్తూ ఓ లేఖ రాశారు. కార్పొరేషన్ ఖాతా నుంచి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఖాతాకు రూ.89.63 కోట్లు, అక్కడి నుంచి మరికొన్ని ఖాతాలకు ఆ నిధులు బదిలీ అయినట్లు విచారణలో తేలింది. దీంతో అప్పట్లో రాజకీయంగా దుమారం రేగింది. ఈ వివాదం సమయంలో గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్న నాగేంద్ర 2024 జూన్‌లో పదవికి రాజీనామా చేశారు. అయితే, తనపై వచ్చిన ఆరోపణలన్నీ రాజకీయ ప్రేరేపితమైనవని నాగేంద్ర పేర్కొన్నారు. ఈ క్రమంలోనే సీఎంగా డీకే శివకుమార్ బాధ్యతలు చేపట్టాక రెండోసారి మంత్రివర్గంలో చేరారు. దీంతో ఆయన్ను తొలగించాలంటూ ప్రతిపక్షాలు మరోసారి రాజీనామా డిమాండ్‌ను తెరపైకి తీసుకొచ్చాయి. ఇటీవలి వర్షాకాల సమావేశాల సమయంలోనూ శాసనసభ లోపల, బయటా ఇదే అంశంపై భాజపా, జేడీఎస్ నిరసనలు తెలిపాయి. రాజకీయంగా ఒత్తిడి పెరగడంతో ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌ను కలిసిన అనంతరం నాగేంద్ర తన రాజీనామా నిర్ణయాన్ని ప్రకటించారు.

## యర్రగొండపాలెం ఘటనపై విచారణ జరుపుతాం

- అనధికార వైద్య చర్యలను ఉపేక్షించేది లేదు
- రాష్ట్ర వైద్య మండలి అధ్యక్షుడు డాక్టర్ నంద కిశోర్ వెల్లడి

అమరావతి, ఆగస్టు 28 ప్రకాశం జిల్లా యర్రగొండపాలెంలో అనధికారికంగా నిర్వహించినట్లు ఆరోపణలు ఉన్న అబార్షన్ వికటించి ఓ మహిళ మృతి చెందిన ఘటనపై విచారణ జరుపుతామని ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ వెల్లడించింది. వైద్యుడు ఫోన్‌లో సలహాలు ఇస్తుండగా, సిబ్బందితో అబార్షన్ ప్రక్రియ నిర్వహించినట్లు వచ్చిన వార్తలపై కౌన్సిల్ స్పందించింది. మండలిలో అంతర్భాగంగా ఉన్న యాంటీ క్వాకరీ కమిటీ ద్వారా ఘటనకు సంబంధించిన వాస్తవాలను నిర్ధారించి, కౌన్సిల్‌కు ఉన్న అధికారాల మేరకు తగిన చర్యలు తీసుకోనున్నట్లు కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ గార్లపాటి నంద కిశోర్ తెలిపారు. ఈ ఘటన అత్యంత విషాదకరమని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. "అనధికార వైద్యచర్యలు, అక్రమ వైద్య ప్రాక్టీస్‌ను అరికట్టేందుకు ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ ఇప్పటికే ఏర్పాటైన యాంటీ క్వాకరీ కమిటీకి డాక్టర్ సుబ్బా నాయుడు చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. నకిలీ వైద్యం అందించే వారిని గుర్తించి, తగిన చట్టపరమైన చర్యలు తీసుకునేలా సంబంధిత వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా యంత్రాంగం, పోలీసు అధికారులతో కమిటీ సమన్వయంతో పనిచేస్తుంది. ఆధునిక వైద్యం అందించడానికి, మందులు సూచించడానికి, అబార్షన్ వంటి వైద్య ప్రక్రియలు నిర్వహించడానికి సంబంధిత వైద్య విద్యార్హతలతో పాటు చెల్లుబాటు అయ్యే వైద్య రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా ఉండాలి. అవసరమైన వైద్య అర్హతలు, చెల్లుబాటు అయ్యే రిజిస్ట్రేషన్ లేకుండా ఆధునిక వైద్య విధానాన్ని నిర్వహించడం చట్టవిరుద్ధమని ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ చట్టంలోని సెక్షన్ 20, నేషనల్ మెడికల్ కమిషన్ చట్టం 2019లోని సెక్షన్ 34 స్పష్టం చేస్తోంది. ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే అనధికార వైద్యచర్యలు, అక్రమ వైద్య ప్రాక్టీస్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోం"" అని కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ గార్లపాటి నంద కిశోర్ స్పష్టం చేశారు.

## స్థానిక ఎన్నికలకు జనసేన సన్నద్ధం

పొత్తు ధర్మం ఆధారంగా ఎన్నికల్లో పోటీ

విధివిధానాలపై 14మందితో జనసేన కమిటీ

అమరావతి,ఆగస్ట్28 స్థానిక సంస్థల ఎన్నికలకు జనసేన సన్నద్ధమవుతోంది. ఈక్రమంలోనే విధివిధానాల రూపకల్పనపై 14 మంది సభ్యులతో ఓ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ ఎన్నికలపై తొలి సమావేశం శుక్రవారం మంగళగిరిలోని జనసేన కార్యాలయంలో జరిగింది. ఆయా జిల్లాల వారీగా బలాబలాలు, పోటీ చేసే స్థానాలపై ఈ సమావేశంలో అగ్రనేతలు చర్చించారు. ఈ సమావేశంలో మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేశ్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ముఖ్య నేతలు, మాజీ సర్పంచ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎన్నికలపై మంత్రి కందుల దుర్గేశ్ కీలక వ్యాఖ్యలు చేశారు.

# బంగారం మైనింగ్ లో హట్టి- సింగరేణి జతకట్టాలి

హైదరాబాద్,ఆగస్ట్28 బంగారం మైనింగ్‌లో విశేష అనుభవమున్న కర్ణాటక ప్రభుత్వ సంస్థ హట్టి గోల్డ్ మైన్స్‌తో సింగరేణి కలిసి పనిచేసేలా జాయింట్ వెంచర్ అవకాశాలను పరిశీలించాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. రెండు ప్రభుత్వ రంగ సంస్థల సాంకేతిక సామర్థ్యం, అనుభవాన్ని సమన్వయం చేస్తే దేశీయ బంగారం ఉత్పత్తిలో మెరుగైన ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు. కర్ణాటక గోల్డ్ మైన్స్ ప్రాంతంలో రెండో రోజు పర్యటనలో భాగంగా శుక్రవారం రాయచూర్ జిల్లాలోని హట్టి, యూటి బంగారు గనులను ఉప ముఖ్యమంత్రి సందర్శించారు. బంగారు ఖనిజం తవ్వకం నుంచి శుద్ధ బంగారం తయారీ వరకు చేపడుతున్న పక్రియలను క్షుణ్ణంగా పరిశీలించారు. హట్టి గోల్డ్ మైన్స్‌కు బంగారం అన్వేషణ, తవ్వకం, ప్రాసెసింగ్, శుద్ధిలో అపార అనుభవం ఉందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. బొగ్గు, ఇతర ఖనిజాల అన్వేషణ, తవ్వకాల్లో సింగరేణికి ఉన్న సాంకేతిక నైపుణ్యాన్ని హట్టి అనుభవంతో జోడించాలని సూచించారు. బంగారం అన్వేషణ, తవ్వకం, వెలికితీత, శుద్ధి, ఆధునిక సాంకేతికత వినియోగం, నిపుణుల సేవలు, మానవ వనరుల శిక్షణ తదితర అంశాల్లో రెండు సంస్థలు సంయుక్తంగా పనిచేసేందుకు కార్యాచరణ రూపొందించాలని సింగరేణి అధికారులను ఆదేశించారు. దేశ ఆర్థిక భద్రతలో బంగారం కీలక పాత్ర పోషిస్తుందని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. దేశంలో అందుబాటులో ఉన్న బంగారు ఖనిజ వనరులను శాస్త్రీయంగా అన్వేషించి వెలికితీయడంలో సింగరేణి వంటి ప్రభుత్వ రంగ సంస్థలు ముందుండాలన్నారు. బంగారం దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించి దేశీయ ఉత్పత్తిని పెంచాల్సిన అవసరం ఉందన్నారు. హట్టి–సింగరేణి భాగస్వామ్యంతో బంగారం ఉత్పత్తి పెంపు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, స్థానిక ఉపాధి కల్పనతోపాటు దేశ ఆర్థికాభివృద్ధికి మేలు జరుగుతుందని తెలిపారు. హట్టి గోల్డ్ మైన్స్‌లోని ప్రొడక్షన్ యూనిట్, ఖనిజ శుద్ధి కేంద్రం, ఎలక్ట్రో విన్నింగ్ కేంద్రాలను ఉప ముఖ్యమంత్రి పరిశీలించారు. గని నుంచి వెలికితీసిన ఖనిజాన్ని వివిధ దశల్లో ప్రాసెస్ చేసి శుద్ధ బంగారంగా మార్చే విధానాన్ని అధికారులు వివరించారు. హట్టి ప్రాజెక్టు ద్వారా రోజుకు సగటున రెండు నుంచి నాలుగు కిలోల బంగారం ఉత్పత్తి అవుతోందని అధికారులు తెలిపారు. యూటి ఓపెన్ కాస్ట్ గోల్డ్ మైన్' వ్యూ పాయింట్ వద్ద నిలబడి బంగారం ముడి మట్టిని వెలికి తీసిన పక్రియను, సేకరించిన ప్రదేశాలను ఆయన ప్రత్యక్షంగా తిలకించారు. ఈ సందర్భంగా ఓపెన్ కాస్ట్ గనిలో ఎంత లోతు నుంచి బంగారం తయారీకి కావలసిన ముడి సరుకును తీశారనే వివరాలను అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బంగారం ఖనిజ గనికి సంబంధించిన సమగ్ర మ్యాప్‌లను లోతుగా పరిశీలించారు. బంగారు ఖనిజ అన్వేషణకు ఏ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తారని అధికారులను అడిగారు. అక్కడి అధికారులు డిప్యూటీ సీఎంతో మొక్కను నాటించారు.అనంతరం యుటీ భూ గర్భ గనిలో జరుగుతున్న బంగారు ఖనిజ తవ్వకాలను పరిశీలించారు.భూగర్భ గనిలో ఖనిజం తవ్వకం, రవాణా, యంత్రాల వినియోగం, కార్మికుల భద్రత తదితర అంశాలను ఉప ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి, ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, జనరల్ మేనేజర్ పంకజ్ కులశ్రేష్ఠ, రాయచూరు జిల్లా పరిషత్ సభ్యులు అమ్జద్, హట్టి గోల్డ్ మైన్స్ ఉన్నతాధికారులు అరుణవ ఘోష్, సఫీయుల్లా ఖాన్, విధాత్రి ఉపుంద, యెమ్మూరప్ప గౌడ, రిటైర్డ్ కల్నల్ దస్తగిరిసాహెబ్ దఫేదార్ పాల్గొన్నారు.

# అమెరికాలో తెలుగుయువతి హత్య

హత్యారోపణలతో అరెస్ట్ వారెంట్ జారీ చేశారు. దీంతో నిందితుడు భారత్‌కు పారిపోయి వచ్చాడు. మరోవైపు, డిసెంబర్ 31, 2025న నిఖిత హత్యకు గురైనట్లు బాధిత కుటుంబ సభ్యులకు భారత అధికారులు సమాచారం అందించారు. నిఖిత తండ్రి ఆనంద్ గోదిశాల ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా తెలంగాణలోనూ అర్జున్‌పై మోసం కేసు నమోదైంది. నిఖిత నుంచి డబ్బులు తీసుకుని తిరిగి ఇవ్వలేదని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఏప్రిల్‌లో కేసు నమోదు చేసిన హైదరాబాద్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో లభించిన ఆధారాలతో ఆగ్రాలో అర్జున్ ఉన్నట్లు గుర్తించారు. దీంతో ప్రత్యేక బృందం అక్కడికి వెళ్లి ఓ ఎ÷–లాట్‌లో అతడిని అదుపులోకి తీసుకుంది. అనంతరం హత్య కేసు దర్యాప్తులో భాగంగా కేంద్ర దర్యాప్తు సంస్థలకు అప్పగించారు. న్యూఢిల్లీలోని పాటియాలా హౌస్ కోర్టులో ఆగస్టు 25న హాజరుపరుచగా.. హత్యకు సంబంధించిన కేసులో రిమాండ్ విధించింది.

## కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనా వైఫల్యాలపై పోరుబాట

భూముల సమస్యపై నిరసనలు చేపడతారు. ఆ తర్వాతి రోజుల్లో మహిళలకు రూ.2,500 ఆర్థిక సాయం, కేసీఆర్ కిట్, కల్యాణలక్ష్మి వంటి పథకాల అమలుపై నిలదీస్తూ వంటా–వార్పు కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, జాబ్ క్యాలెండర్ హామీలపై యువత, విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీలు చేపడతారు. చివరకు 10వ తేదిన ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల నిరసనలకు బీఆర్ఎస్ ప్రతినిధులు పూర్తి మద్దతు తెలపనున్నారు.

## గవర్నర్‌ను పరామర్శించిన భట్టి

### ఆరోగ్యంపై ఆరా తీసిన సిఎస్ సంజయ్ జాజు



హైదరాబాద్,ఆగస్ట్28: తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాను లోక్ భవన్‌లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పరామర్శించారు. గుండె సంబంధిత సమస్యతో అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందిన అనంతరం డిశ్చార్జ్ అయ్యి లోక్ భవన్‌కు చేరుకున్న గవర్నర్ ని శుక్రవారం సాయంత్రం ఉప ముఖ్యమంత్రి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గవర్నర్ ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకుని, త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని డిప్యూటీ సీఎం ఆకాంక్షించారు. అలాగే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు కూడా గవర్నర్‌ను వేరుగా పరామర్శించారు. ఆయన ఆరోగ్యంపై ఆరా తీసారు.

THARANGALU DAILY NEWS
శనివారం, 29 ఆగస్టు , 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

## అన్నాచెల్లెళ్ల అనురాగానికి ప్రతీక రాఖీ పండుగ





**యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్ సి ఆగస్టు 28 తరంగాలు** మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో రాఖీ పండగ పర్వదినాన్ని పురస్కరించుకొని అక్క చెల్లెలు అన్నదమ్ములకు ఒకరికొకరు రాఖీలు కడుతూ,మిఠాయిలు తినిపించుకుంటూ తమ అనురాగాన్ని చాటుకున్నారు. అనంతరం పట్టు వస్త్రాలను పెట్టి వారి దీవెనలు పొందారు.రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలుపుతూ రక్షాబంధన్ విశిష్టతను భారతీయ సంస్కృతిలో అన్నాచెల్లెళ్ల ప్రేమకు,రక్షణకు సంకేతంగా నిలిచే ఈ పండుగ సోదరభావాన్ని పెంపొందిస్తుందని తెలియజేశారు.

## రాఖీ సందర్భంగా మహిళలకు చీరలు పంపిణీ చేసిన కుంట పద్మ సిద్ధిరాములు దంపతులు




**కుత్బుల్లాపూర్ ప్రతినిధి, ఆగష్టు 28, ( తరంగాలు )**
రాఖీ పౌర్ణమి సందర్భంగా కుత్బుల్లాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి కుంట పద్మ సిద్ధిరాములు ఆధ్వర్యంలో శుక్రవారం రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జీడిమెట్ల ప్రాంతం నుంచి భారీ సంఖ్యలో తరలివచ్చిన అక్కాచెల్లెమ్మలు అరుణారెడ్డి, మస్కూరి పద్మ, కృష్ణవేణి, సరోజ, బాలమణి, శ్యామల, విజయ, కవిత, కృష్ణవేణి, దేవి తదితరులతో కలిసి కుంట పద్మ సిద్ధిరాములు దంపతులకు రాఖీలు కట్టి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కుంట పద్మ సిద్ధిరాములు దంపతులు రాఖీ కట్టిన ప్రతి మహిళకు చీరలను పంపిణీ చేసి, అక్కాచెల్లెమ్మలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. రాఖీ పండుగ అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలుస్తుందని, ప్రేమ, ఆప్యాయతలు, ఆత్మీయతలను మరింత బలోపేతం చేసే పండుగగా రాఖీ పౌర్ణమికి ప్రత్యేక స్థానం ఉందని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న పోగు సమ్మయ్య నేత, మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి, నదీమ్ రాయ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమానురాగాలు, ఆత్మీయతలు ఎల్లప్పుడూ కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు కుంట పద్మ సిద్ధిరాములు,అక్క భాగ్యలక్ష్మి,చెల్లెలు లిఖిత రాఖీ కట్టారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా అక్క చెల్లెలు రాఖీ కట్టినవారిలో బీర లక్ష్మి,కట్టెల భారతమ్మ, దొనకంటి అన్నపూర్ణలు ఉన్నారు.

## రాఖీ పౌర్ణమి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌కు రాఖీలు కట్టిన మహిళలు



**కుత్బుల్లాపూర్ ప్రతినిధి, ఆగష్టు 28, ( తరంగాలు )**
రాఖీ పౌర్ణమి సందర్భంగా కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్‌తో పాటు ఆయన సోదరుడు, మేడ్చల్--మల్కాజిగిరి డీసీసీ ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్‌ను నియోజకవర్గానికి చెందిన మహిళలు శుక్రవారం పెద్ద సంఖ్యలో కలిసి రాఖీలు కట్టారు. షాపూర్‌నగర్‌లోని వారి నివాసానికి తరలివచ్చిన మహిళలు వారికి రాఖీలు కట్టి తమ అభిమానాన్ని, ఆప్యాయతను చాటుకున్నారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్, శ్రీనివాస్ గౌడ్‌లకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి రాఖీలు కట్టడం పట్ల కూన శ్రీశైలం గౌడ్ సంతోషం వ్యక్తం చేశారు. మహిళల అభిమానం, ఆప్యాయత తనకు ఎప్పటికీ ప్రత్యేకమని ఆయన పేర్కొన్నారు. అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమ, ఆప్యాయత, నమ్మకం, బాధ్యతలకు రక్షాబంధన్ పండుగ ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. సమాజంలో మహిళలకు ప్రతి ఒక్కరూ గౌరవం, మర్యాద ఇవ్వాలని, మహిళల పాత్ర సమాజంలో ఎంతో కీలకమని శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు పద్మ, లావణ్య, శ్యామల, సంగీత, అనితలతో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వివాహ కార్యక్రమంలో పాల్గొన్న మల్లిబాబు యాదవ్



**ఇల్లందు ప్రతినిధి, ఆగస్టు 28, ( తరంగాలు):**
కామేపల్లి మండలం పండితాపురం గ్రామాని కి చెందిన బత్తుల రాంబాబు - ఉపేంద్ర ల కుమారుడు చి. నరసింహా రావు- చి. ల. సౌ. హరిణి ( ఖమ్మం నగరానికి చెందిన మల్లెపువ్వు దుర్గాప్రసాద్ - శివాని ల కూతురు ) వివాహం స్థానిక శ్రీనివాస కళ్యాణం మండపంలో జరిగిన వివాహ కార్యక్రమానికి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని నూతన వధూవరుల ను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా అక్కడికి చేరిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు విషయంగురించి ప్రస్తావించంగా రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక పరిస్థి తుల్లో కష్టంగా ఉన్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల బిల్లుల విషయంలో కావాలని జాప్యం చేస్తున్న ప్పటికీ, ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రభుత్వం బిల్లులు చెల్లించడానికి సిద్ధంగా ఉందని, అదేవిధంగా రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు కూడా త్వరలో మంజూరవుతాయి అని మల్లి బాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమ్మినేపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ ధరావత్ అనురాధ, ఉప సర్పంచ్ మేకల మల్లికార్జు నరావు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, చల్ల రాజు, బత్తుల వీరబాబు, మొగిలి,శ్రీను,చల్ల మల్లయ్య, మంజల సాంబయ్య, గుండ్ల ఏసోబు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## రాఖీ పౌర్ణమి వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య,బీర్ల అనిత



**యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్సి ఆగస్టు 28 తరంగాలు**
రాఖీ పౌర్ణమి పండుగను పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ,బీర్ల ఫౌండేషన్ చైర్‌పర్సన్ బీర్ల అనిత రాఖీ పండుగ వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలేరు నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన ఆడపడుచులు, మహిళలు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య కి రాఖీలు కట్టి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఆప్యాయత, అనురాగాలకు ప్రతీకగా నిలిచే రాఖీ పండుగ సందర్భంగా ఆడపడుచులు చూపిన ప్రేమాభిమానాలకు బీర్ల అయిలయ్య కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా బీర్ల ఫౌండేషన్ చైర్‌పర్సన్ బీర్ల అనిత అన్నదమ్ములకు స్వయంగా రాఖీలు కట్టి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. సోదర, సోదరీమణుల మధ్య ప్రేమానురాగాలు, ఆత్మీయత, అనుబంధాలు మరింత బలపడాలని ఆకాంక్షించారు. రాఖీ పౌర్ణమి పండుగ ప్రతి కుటుంబంలో సంతోషాలను నింపాలని, అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ఆప్యాయతలు ఎల్లప్పుడూ ఇలాగే కొనసాగాలని వారు ఆకాంక్షించారు.

## మృతుడి కుటపరామర్శించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య



**జఫర్గడ్ ప్రతినిధి, ఆగస్టు 28, (తరంగాలు ):**
మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు అభివృద్ధి ప్రదాత కడియం శ్రీహరి ఆదేశాల మేరకు మండల కేంద్రంలో ముట్టుక బలరాం అనారోగ్యంతో మరణించినందున వారి పార్థివ దేహాన్ని స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి ముట్టుక బలరాం కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలియజేశారు. ఈ క్లిష్ట సమయంలో బాధిత కుటుంబానికి అండగా నిలుస్తూ ఆర్థిక సాయం అందజేశారు.వారి తో పాటు మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇల్లందుల బాబు, గ్రామ శాఖ అధ్యక్షులు మంచాల అనిల్, సారంగపాణి, మండల నాయకులు నల్ల బోయిన రాజు,కన్నా సోమశేఖర్, నీలం రాజయ్య,అందుబాటులో ఉన్న ప్రజా ప్రతినిదులు ముఖ్య నాయకులు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డికి రాఖీ కట్టిన ఏనుగల్ సర్పంచ్ తొర్రి పద్మ యాదవ్



**హైదరాబాద్, ఆగస్టు 28,తరంగాలు** : రాఖీ పౌర్ణమి సందర్భంగా వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం ఏనుగల్ గ్రామ సర్పంచ్ తొర్రిపద్మ యాదవ్ హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి అన్నను కలిసి రాఖీ కట్టారు.ఈ సందర్భంగా అన్నాచెల్లెళ్ల ఆత్మీయ అనుబంధానికి ప్రతీకగా రాఖీ కట్టి ముఖ్యమంత్రికి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి సైతం తొర్రిపద్మ యాదవ్‌కు ఆప్యాయంగా శుభాకాంక్షలు తెలియజేశారు.రాఖీ పౌర్ణమి సందర్భంగా జరిగిన ఈ ఆత్మీయ కలయిక అన్నాచెల్లెళ్ల అనుబంధం, ఆప్యాయతకు ప్రతీకగా నిలిచింది. గ్రామ సర్పంచ్‌గా ప్రజా సేవలో ముందుకు సాగుతున్న తొర్రిపద్మ యాదవ్ ముఖ్యమంత్రిని కలిసి రాఖీ కట్టడం ప్రత్యేకతను సంతరించుకుంది.

## నాగేల్లి రాములు కు నివాళులు అర్పించిన కాంగ్రెస్,బిజెపిపార్టీ నాయకులు

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్సి ఆగస్టు 28 తరంగాలు**
వలిగొండ పట్టణ కేంద్రానికి చెందిన నాగేల్లిరాములు పార్థిహ దేహానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తిని సహదేవ్ గౌడ్, స్థానిక సర్పంచ్ కుంభం వెంకట పాపిరెడ్డి,బిజెపి నాయకులు బంధారపులింగస్వామి తదితరులు పూలమాలవేసి నివాళులు అర్పించారు. రాములు గత కొద్ది రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ గురువారం సాయంత్రం మృతి చెందాడు అతని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఐటి పాముల రవీంద్ర, సోమనబోయిన రమేష్, మైసొల్ల రామ నర్సు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మస్జిద్-ఏ-ఫలాహ్ వక్ఫ్ బోర్డులో నమోదుకు కృషి చేసిన మహమ్మద్ అయూబ్

- మసీదు అభివృద్ధికి సహకారం అందించిన డిసిసి అధ్యక్షుడు ఆయూబ్ కు ఘన సన్మానం
- కృతజ్ఞతలు తెలిపిన మత పెద్దలు,ముస్లిం సోదరులు





**వరంగల్ ప్రతినిధి, ఆగస్టు 28,తరంగాలు** : వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధిలోని లేబర్ కాలనీలో ఉన్న మస్జిద్-ఏ-ఫలాహ్ వక్ఫ్ బోర్డులో నమోదు కావడానికి ప్రత్యేక చొరవ చూపి, అవసరమైన ప్రక్రియలో తనవంతు సహకారం అందించిన వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ను మత పెద్దలు, ముస్లిం సోదరులు, మసీదు కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మహమ్మద్ అయూబ్‌కు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.మస్జిద్-ఏ-ఫలాహ్ వక్ఫ్ బోర్డులో నమోదు కావడానికి అవసరమైన ప్రక్రియలో ప్రత్యేక చొరవ తీసుకుని సహకరించినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.మసీదు అభివృద్ధితో పాటు ముస్లిం సమాజ సంక్షేమానికి భవిష్యత్తులోనూ ఇదే విధంగా సహకారం అందించాలని మత పెద్దలు, కమిటీ సభ్యులు మహమ్మద్ అయూబ్‌ను కోరారు.ఈ కార్యక్రమంలో మత పెద్దలు, మసీదు కమిటీ సభ్యులు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.



జాతీయ దిన పత్రిక
తరంగాలు
THARANGALU DAILY NEWS
శనివారం, 29 ఆగస్టు , 2026


# బషీర్ బాగ్ డే సందర్భంగా విద్యుత్ పోరాట అమర వీరులకు జోహార్లు అర్పించిన సీపీఎం




**ఇల్లందు ప్రతినిధి, ఆగస్ట్ 28, ( తరంగాలు):** 2000 సంవత్సరం లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గా నాడున్న చంద్రబాబు నాయుడు ప్రపంచ బ్యాంకు ఆదేశాల్లో భాగంగా విద్యుత్ ఛార్జీలు విపరీతంగా పెంచిన నేపథ్యంలో సీపీఎం తో సహా వామ పక్షాలు,నాడు ప్రతిపక్షం లో ఉన్న కాంగ్రెస్ పార్టీల అధ్వర్యంలో 100 రోజులకు పైగా జరిగిన ప్రజా పోరాటాల లో ఆగస్టు 28న చలో అసెంబ్లీ పిలుపు లో పార్టీలు ప్రజలు పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన నిర్వహిస్తుంటే ప్రదర్శన కారుల పై నాటి తెలుగుదేశం ప్రభుత్వం పోలీసుకాల్పులు,బాష్పవాయువు గోళాలు, లాఠీ ఛార్జి జరిపింది. ఆ సందర్భంగా సీపీఎం పార్టీ నాయకులు సత్తెనపల్లి రామకృష్ణ,సీఐటీయూ నేత విష్ణువర్ధన్ రెడ్డి,బాలస్వామి లు ప్రాణాలు కోల్పోయారు. అనేక మంది గాయాల పాలైనరు. ప్రపంచ వ్యాప్తంగా చంద్రబాబు నాయుడు ఇమేజ్ దెబ్బతినడం వల్ల తెలుగుదేశం ప్రభుత్వం విద్యుత్ చార్జీల పెంపు ను ఉపసంహరించు కున్నది. అని బషీర్ బాగ్ అమర వీరులకు ఇల్లందు ఏలూరి భవన్లో జోహార్లు అర్పించిన అనంతరం తాళ్లూరి కృష్ణ అధ్యక్షతన జరిగిన సభలో సీపీఎం పార్టీ అబ్దుల్ నబీ,మండల కార్యదర్శి ఆలేటి కిరణ్ కుమార్ పాల్గోని మాట్లాడుతూ, బషీర్ బాగ్ విద్యుత్ అమరవీరుల స్పూర్తి తో దేశవ్యాప్త విద్యుత్ ఉద్యమం అవసరం ఉందని తెలిపారు. 2021లో కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన నూతన విద్యుత్ చట్టాన్ని నాటి దేశవ్యాప్త రైతాంగ పోరాట ఫలితంగా తాత్కాలికంగా నిలిపివేసింది అయితే బడా కార్పొరేట్ల ఒత్తిడితో నరేంద్ర మోడీ బీజేపీ ప్రభుత్వం కొన్ని సవరణలతో నూతన విద్యుత్ చట్టాన్ని తీసుకొస్తున్నది. దనిఫలితంగా రైతుల కు,200యూనిట్ల ఉచిత కరెంట్ ఉండదు. దేశానికి ప్రాణవాయువు లాంటి విద్యుత్ మీద బడా కార్పోరేట్ శక్తులు బిజెపి కేంద్ర ప్రభుత్వ మద్దతుతో చేస్తున్న కుట్రలకు వ్యతిరేకంగా విద్యుత్ వినియోగదారులు రైతాంగం కార్మికులు ఉద్యోగులు ఇంజనీర్లు సమస్త ప్రజానీకం పెద్ద ఎత్తున తిరగబడి మన భావి తరాలను, మన దేశ భవిష్యత్తును కాపాడుకోవడం అవసరం విద్యుత్తు పోరాట అమరవీరుల త్యాగాల స్పూర్తితో తెలంగాణలో విద్యుత్ సంస్కరణలు అమలు కాకుండా విశాల ఐక్య ఉద్యమానికి సిద్ధమవ్వాలి. మరో విద్యుత్ పోరాటానికి సిద్ధం కావాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమం లోమునిగాంటి లక్ష్మి, మిర్జా నయీం బెగ్, ఎన్ శ్రీనివాస్, జీ మాన్సింగ్, రాజేశ్ సలిమా, నస్రీన్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నా, చెల్లెలు, అక్క, తమ్ముళ్ల అనుబంధానికి ప్రతీకగా రక్షాబంధన్




***నల్గొండ -ఆగస్టు28 తరంగాలు :*** సంవత్సరానికి ఒకసారి జరుపుకునే గొప్ప పండుగ రాఖీ పౌర్ణమి రక్షాబంధన్ అని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. సోదరికి తన సోదరుడు కలకాలం రక్షగా, తోడుగా ఉంటాననే నమ్మకాన్ని, భరోసాను రాఖీ పండుగ ద్వారా కల్పిస్తాడని,అదే నమ్మకంతో అక్కా,చెల్లెళ్లు తన సోదరులకు రక్షాబంధన్ కడతారని తెలిపారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా శు క్రవారం నల్గొండ జిల్లా కేంద్రం పాన్గల్ లో ఉన్న చారుమతి అనాధాశ్రమ బాలికలు జిల్లా కలెక్టర్ ను కలెక్టర్ కార్యాలయంలో కలిసి రాఖీలు కట్టారు. సోదరీ, సోదరుల ప్రేమానుబంధాలతోపాటు, వారికి రక్షగా నిలుస్తామనే భరోసాను కల్పించే రాఖి పండుగ సందర్భంగా జిల్లా ప్రజలకు జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు .తనకు రాఖీలు కట్టిన బాలికలకు జిల్లా కలెక్టర్ స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు.జారీ చేసిన వారు సహాయ సంచాలకులు, సమాచార శాఖ నల్గొండ.

## శుక్రవారం నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో సంభవించిన గర్భస్థ శిశు మరణం పై

## సోషల్ మీడియాలో వచ్చిన కథనాలకు జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ స్పందించారు..

**నల్గొండ- ఆగస్టు28, తరంగాలు :** గర్భస్థ శిశు మరణం సంఘటనపై విచారణ నిర్వహించి నివేదిక సమర్పించాలని జిజిహెచ్ సూపరింటెండెంట్ ను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశం మేరకు ఈ సంఘటనపై ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి సూపరింటెండెంట్ పూర్తి వివరాలతో జిల్లా కలెక్టర్ కు నివేదికను సమర్పించారు. ?? తన నివేదికలో వివరాలను జిజిహెచ్ సూపరింటెండెంట్ తెలియజేస్తూ ఎ. కీర్తి అనే 37 వారాల గర్భిణి కడుపునొప్పితో ఈనెల 27 న మధ్యాహ్నం 12:55 గంటల ప్రాంతంలో నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి లో చేరిందని, ఆసుపత్రిలో చేరిన సమయంలో వైద్య పరీక్షలు నిర్వహించగా గర్భస్థ శిశువు గుండెచప్పుడు సాధారణంగా ఉందని, 27 వ తేది మధ్యాహ్నం, రాత్రి అలాగే 28 ఉదయం వరకు నిరంతరం నిర్వహించిన వైద్య పరీక్షలలో కూడ గర్భస్థ శిశువు గుండెచప్పుడు సాధారణంగానే నమోదైందని, అలాగే గర్భిణీ కూడా ఎలాంటి ఆరోగ్య సమస్యలు



లేవని తెలిపారు. అయితే 28 న ఉదయం 6:15 గంటలకు గర్భంలో కదలికలు తగ్గడంతో ఆమెను లేబర్ రూమ్కు తరలించడం జరిగిందని ,ఆ సమయంలో వైద్య పరీక్షలు నిర్వహించగా, ఆల్ట్రాసౌండ్ స్కానింగ్ ద్వారా గర్భస్థ శిశువు గుండెచప్పుడు వినబడలేదని,ఈ విషయాన్ని వెంటనే రోగి భర్తకు మరియు బంధువులకు వివరించడంతోపాటు, వీడియో కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందని తెలిపారు.గతంలో సిజేరియన్ జరిగిన కేసు కావడం మరియు శిశువు గర్భంలోనే మరణించడం వల్ల గర్భిణీకి ఇబ్బంది కలగకుండా కుటుంబ సభ్యుల అంగీకారంతో ఆమెకు అత్యవసర శస్త్రచికిత్స నిర్వహించినట్లు తెలిపారు.28 న?ఉదయం 07:15 గంటలకు శస్త్రచికిత్స ద్వారా మృత మగ శిశువును బయటకు తీయడం జరిగిందని,?శస్త్రచికిత్స సమయంలో ఆ తర్వాత కూడా తల్లి ఆరోగ్యం స్థిరంగా ఉందని పేర్కొన్నారు. అయితే గర్భస్థ శిశు మరణాన్ని?ఊహించని,కారణం తెలియని గర్భస్థ శిశు మరణంగా నిర్ధారించినట్లు సూపరింటెండెంట్ తన నివేదికలో తెలిపారు.జారీ చేసిన వారు సహాయ సంచాలకులు, సమాచార శాఖ నల్గొండ.

## బొంగునూరి శ్రీనివాస్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన భూపతి రెడ్డి



**కుత్బుల్లాపూర్ ప్రతినిధి, ఆగస్టు 28, ( తరంగాలు )** మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సిరెడ్డి భూపతిరెడ్డి ఆయనను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శ్రీనివాస్ రెడ్డి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహులు యాదవ్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు సదానందం ముదిరాజ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముత్యం రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి, దూలపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బైరి శివకుమార్ గౌడ్, దుండిగల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జక్కుల మల్లేష్ యాదవ్, బౌరంపేట్ మాజీ సర్పంచ్ మిద్దెల యాదిరెడ్డి, మహిళా కాంగ్రెస్ నాయకురాలు లత, మల్లారెడ్డి తదితరులు పాల్గొని శ్రీనివాస్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

## సంప్రదాయాలకు ప్రతీకగా జంధ్యా ధారణ

- ఘనంగా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమం
- భారీగా పాల్గొన్న పద్మశాలి కులబంధువులు




**వరంగల్ ప్రతినిధి, ఆగస్టు 28,తరంగాలు :** పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు డి.ఎస్. మూర్తి ఆధ్వర్యంలో వరంగల్ సాయిబాబా ఆలయ ఆవరణలో జంధ్యా ధారణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పద్మశాలి కులబంధువులు పెద్ద సంఖ్యలో హాజరై సంప్రదాయబద్ధంగా జంధ్యా ధారణ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా పద్మశాలి సంఘం నాయకులు మాట్లాడుతూ.. తరతరాలుగా వస్తున్న ఆచార సంప్రదాయాలను పరిరక్షించుకోవడంతో పాటు, వాటి విశిష్టతను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. సమాజంలో ఐక్యత, సోదరభావం మరింత బలోపేతం కావడానికి ఇటువంటి ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు.పద్మశాలి సమాజంలో సంప్రదాయాలు, సంస్కృతిని కాపాడేందుకు భవిష్యత్‌లోనూ ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని నాయకులు తెలిపారు. కార్యక్రమం భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగింది.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రవీందర్, వడ్నాల నరేందర్, పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు బేతి అశోక్ బాబు, గోరంటల రాజు, మాజీ కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్, శ్రీనివాస్, రాజకుమార్, క్రాంతి, ఆంజనేయులు, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు. పద్మశాలి కులబంధువులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య



**జఫర్ గడ్ ప్రతినిధి, ఆగష్టు 228,(తరంగాలు ):** పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు ఈ ఘటన జఫర్గడ్ మండలంలోని తిమ్మంపేట గ్రామంలో చోటు చేసుకుంది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తిమ్మంపేట గ్రామానికి చెందిన పిట్టల ధర్మయ్య మద్యానికి అలవాటు అయ్యి ఇంట్లో భార్య తో గొడవ పడి నేను పురుగుల మందు తాగుతా అని ప్రతిసారి బెదిరించేవాడు ఆగస్టు 26 రోజున పురుగుల మందు తాగి బెదిరించారు ఉదయం పొద్దున చూసేసరికి పురుగుల మందు తాగి ఉన్నాడు వెంటనే 108 కు ఫోన్ చేసి అంబులెన్స్ లో ఏం జీఎం తీసుకు వెళ్లడం జరిగింది. చికిత్స పొందుతూ శుక్రవారం మరణించినాడు. ఆరోగ్య విషమించి చికిత్స పొందుతూ మరణించాడని డాక్టర్లు చెప్పినారు. నా కొడుకు కేవలం తాగుడుకు అలవాటు పడి తన భార్యతో గొడవపడి క్షణికావేశంలో గుర్తుతెలియని పురుగుల మందు తాగడం వలన చనిపోయాడు ఈ మరణం పై ఎవరిపై అనుమానం లేదు కావున నా కుమారుని శవపంచనామ నిర్వహించి దహన క్రియల నిమిత్త అప్పగించాలని కోరారు.

THARANGALU DAILY NEWS
శనివారం, 29 ఆగస్టు . 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

# రాఖీ బంధంతో భరోసా బంధం




- బాలికల రక్షణ.. విద్య.. సాధికారతకు సమాజం అండగా నిలవాలి జిల్లా కలెక్టర్ అంకిత్

**భద్రాద్రి జిల్లా బ్యూరో తరంగాలు న్యూస్ ఆగస్టు 28**

చిల్డ్రన్ హోమ్ బాలికలతో కలెక్టర్ అంకిత్ ఆత్మీయ ముచ్చట్లు.. బహుమతుల అందజేత రాఖీ కేవలం సోదర బంధానికి ప్రతీక మాత్రమే కాదని.. ఆపదలో అండగా నిలుస్తామనే భరోసాకు ప్రతీకగా నిలవాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్‌లో శుక్రవారం నిర్వహించిన రక్షాబంధన్ వేడుకలు ఆత్మీయంగా సాగాయి. చిల్డ్రన్ హోమ్‌కు చెందిన బాలికలు కలెక్టర్ అంకిత్‌తో పాటు అదనపు కలెక్టర్ వేణుగోపాల్ (రెవెన్యూ), అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్), జిల్లా సంక్షేమ అధికారిణి లేనినా , ఇతర అధికారులకు రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. బాలికలు రాఖీలు కడుతున్న సమయంలో అధికారులు వారితో ఆప్యాయంగా ముచ్చటిస్తూ.. వారి చదువు, భవిష్యత్ లక్ష్యాలు, అభిరుచులను అడిగి తెలుసుకున్నారు.


### 'మీ కలలు పెద్దవిగా ఉండాలి'



బాలికలతో మాట్లాడిన కలెక్టర్.. వారి భవిష్యత్ లక్ష్యాలను తెలుసుకుని, చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొంటూ తమకు నచ్చిన రంగంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. బాలికలు కుటుంబానికి మాత్రమే కాకుండా సమాజానికి, దేశానికి విలువైన సంపద అని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి బాలికకు సురక్షితమైన వాతావరణం కల్పించడం, నాణ్యమైన విద్యను అందించడం, వారి ప్రతిభను ప్రోత్సహించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.

### బేటీ బచావో.. బేటీ పడావో

'బేటీ బచావో--బేటీ పడావో' స్ఫూర్తితో బాలికల రక్షణ, విద్య, ఆరోగ్యం, సాధికారత కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. బాలికలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి ఉన్నత విద్యను అభ్యసించాలని, తమకు నచ్చిన రంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు."బాలికను కాపాడుదాం.. బాలికను చదివిద్దాం.. బాలిక ఎదుగుదలకు తోడ్పడదాం" అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ ఆచరణలోకి తీసుకురావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.



### బహుమతులతో ఆనందం

రక్షాబంధన్ సందర్భంగా బాలికలకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. అనంతరం పుస్తకాలు, పెన్నులు, స్వీట్స్, ఇతర బహుమతులను అందజేశారు. అధికారుల నుంచి లభించిన ఆప్యాయత, ప్రోత్సాహంతో బాలికల్లో ఆనందం, ఆత్మవిశ్వాసం వెల్లివిరిసింది. ఈ కార్యక్రమం బాలికలకు కేవలం రక్షాబంధన్ వేడుకగానే కాకుండా.. "మీకు మేమున్నాం" అనే భరోసాను కల్పించే ఆత్మీయ బంధంగా నిలిచింది. కార్యక్రమంలో హబ్ మిషన్ కోఆర్డినేటర్ సంతోష రూప, స్వాతి, ప్రియాంక, మౌనిక, దీప్తి, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ వినోద్, చిల్డ్రన్ హోమ్ బాలికలు పాల్గొన్నారు.

## వ్యాధులను వ్యాప్తి చేసే దోమలు ఎన్ని రకాలు, అవి ఏవి.. రక్షణకు ఏం చేయాలి..?

ఇంట్లో లేదా పరిసరాల్లో దోమ కనిపిస్తే అది సాధారణ దోమగానే అనిపిస్తుంది. కానీ అన్ని దోమలు ఒకే రకమైన వ్యాధులను వ్యాప్తి చేయవు. కొన్ని దోమలు డెంగ్యూ, చికున్‌గున్యా వంటి వైరల్ వ్యాధులకు కారణమవుతుండగా.. మరికొన్ని మలేరియా, జపనీస్ ఎన్‌సెఫలైటిస్ వంటి వ్యాధులను వ్యాప్తి చేస్తాయి. దోమలు ఎప్పుడు కుడతాయి, ఎక్కడ పెరుగుతాయి, వాటి నుంచి మనల్ని మనం ఎలా రక్షించుకోవాలో తెలుసుకోవడం ద్వారా దోమల వల్ల వచ్చే వ్యాధుల ముప్పును గణనీయంగా తగ్గించుకోవచ్చు. ప్రతి సంవత్సరం ఆగస్టు 20న ప్రపంచ దోమల దినోత్సవాన్ని నిర్వహిస్తారు. 1897లో దోమలే మలేరియాను వ్యాప్తి చేస్తాయని నిరూపించిన బ్రిటిష్ వైద్యుడి పరిశోధనను గుర్తుచేసుకునేందుకు ఈ రోజును పాటిస్తారు. ఆ పరిశోధన మలేరియాపై అవగాహనను మార్చడమే కాకుండా.. దోమలు వ్యాధులను వ్యాప్తి చేసే ప్రధాన వాహకాలుగా ఎలా పనిచేస్తాయో అర్థం చేసుకోవడానికి దోహదపడింది. ప్రపంచవ్యాప్తంగా 3,500కు పైగా దోమల జాతులను గుర్తించారు. అయితే వీటిలో కొద్ది జాతులు మాత్రమే మనుషుల్లో వ్యాధులకు కారణమయ్యే వైరస్‌లు, పరాన్నజీవులు లేదా ఇతర వ్యాధికారకాలను వ్యాప్తి చేస్తాయి. భారత్‌లో ప్రజారోగ్య పరంగా ముఖ్యంగా మూడు రకాల దోమల సమూహాలు కీలకంగా ఉన్నాయి. అవి ఏడిస్, అనోఫిలిస్, క్యూలెక్స్. ఇవి వ్యాప్తి చేసే వ్యాధులతోపాటు.. పెరిగే ప్రదేశాలు, మనుషులను కుట్టే సమయాల్లో కూడా తేడాలు ఉంటాయి.

### ఏడిస్ ఈజిప్టై దోమలు..

భారత్‌లోని నగర ప్రాంతాల్లో డెంగ్యూ, చికున్‌గున్యా వంటి వ్యాధుల వ్యాప్తిలో ఏడిస్ ఈజిప్టై దోమలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. ప్రపంచంలోని కొన్ని ప్రాంతాల్లో ఈ దోమలు ఎల్లో ఫీవర్, జికా వంటి వ్యాధులను కూడా వ్యాప్తి చేస్తున్నాయి. మనుషులు నివసించే ప్రాంతాల్లో సులభంగా జీవించగలగడం ఏడిస్ దోమలను నియంత్రించడం కష్టతరం చేస్తుంది. ఈ దోమలు పెద్ద మొత్తంలో నీరు అవసరం లేకుండానే చిన్నచిన్న నీటి నిల్వల్లో గుడ్లు పెడతాయి. ఇంటి చుట్టుపక్కల ఉన్న పాత టైర్లు, పూల కుండీలు, కూలర్లు, బకెట్లు, ఇతర నీరు నిల్వ ఉండే వస్తువుల్లో కూడా ఇవి పెరిగే అవకాశం ఉంటుంది. అందుకే ఇంటి పరిసరాల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించడం ఏడిస్ దోమల నియంత్రణలో ముఖ్యమైన చర్యగా చెబుతారు. ఏడిస్ దోమలకు మరో ప్రత్యేకత ఉంది. ఇవి ప్రధానంగా పగటి సమయంలో మనుషులను కుడతాయి. ముఖ్యంగా ఉదయం వేళల్లో, సూర్యాస్తమయం ముందు వీటి కాటు ఎక్కువగా ఉండే అవకాశం ఉంటుంది. అందువల్ల దోమల నుంచి రక్షణ అంటే కేవలం రాత్రి పడుకునే సమయంలో తీసుకునే జాగ్రత్తలకు మాత్రమే పరిమితం కాకూడదు. పగటి సమయంలోనూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

### ఆడ అనోఫిలిస్ దోమ..

డెంగ్యూ ప్రపంచవ్యాప్తంగా ముఖ్యమైన ప్రజారోగ్య సమస్యగా కొనసాగుతోంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనాల ప్రకారం ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా 10 కోట్ల నుంచి 40 కోట్ల వరకు డెంగ్యూ ఇన్ఫెక్షన్లు సంభవించే అవకాశం ఉంది. అయితే వీటిలో చాలా ఇన్ఫెక్షన్లు స్వల్ప లక్షణాలతో లేదా ఎలాంటి లక్షణాలు లేకుండానే ఉంటాయి. మలేరియాతో సంబంధం ఉన్న ప్రధాన దోమల సమూహం అనోఫిలిస్. డెంగ్యూ, చికున్‌గున్యా వైరస్‌ల వల్ల వస్తే.. మలేరియా ప్లాస్మోడియం అనే పరాన్నజీవి వల్ల వస్తుంది. మలేరియా సోకిన ఆడ అనోఫిలిస్ దోమ మనిషిని కుట్టినప్పుడు ఈ పరాన్నజీవి రక్తప్రవాహంలోకి ప్రవేశిస్తుంది. మలేరియా ఉన్న వ్యక్తిని కుట్టినప్పుడు దోమలోకి కూడా పరాన్నజీవి చేరుతుంది. అనంతరం ఆ పరాన్నజీవి దోమలో అభివృద్ధి చెంది.. అదే దోమ మరో వ్యక్తిని కుట్టినప్పుడు వ్యక్తులకు వ్యాపిస్తుంది. భారత్‌లో మలేరియాను వ్యాప్తి చేయగలిగే అనోఫిలిస్ జాతులు అనేకం ఉన్నాయి. వాటిలో అనోఫిలిస్ స్టీఫెన్సీ ముఖ్యమైనది. ఇది పట్టణ ప్రాంతాలకు కూడా అనుకూలంగా ఉంటుందని, నగరాల్లో మలేరియా వ్యాప్తితో సంబంధం ఉంటుందని గుర్తించారు.

## రక్షణ రంగంలో మరో ముందడుగు

**అమెరికాతో రక్షణ శాఖ జావెలిన్ కొనుగోళ్లు**

న్యూఢిల్లీ,ఆగస్ట్28 భారత్ - అమెరికా రక్షణ రంగంలో మరో ముందడుగు పడింది. యుఎస్ నుంచి 'జావెలిన్' యాంటీ ట్యాంక్ క్షిపణుల కొనుగోలుకు ఇరు దేశాల అధికారులు ఒప్పందం చేసుకున్నారు. ఈ మేరకు అమెరికా ఫారిన్ మిలిటరీ సేల్స్ పక్రియ ద్వారా లెటర్ ఆఫ్ ఆఫర్ అండ్ యాక్సెప్టెన్స్‌పై భారత అధికారులు సంతకం చేశారు. 'జావెలిన్' డీల్‌తో ఇరుదేశాల మధ్య సరికొత్త అధ్యాయం మొదలైందని అమెరికా రాయబారి సెర్గియో గోర్ తెలిపారు. భారత్‌లో జావెలిన్ క్షిపణుల సంయుక్త ఉత్పత్తికి మార్గం సుగమం అయ్యే అవకాశం ఉందని వెల్లడించారు. క్షిపణులను ప్రయోగించిన తర్వాత మళ్లీ గైడ్ చేయక్కర్లేని 'ఫైర్ అండ్ పర్గెట్' ఆటోమేటిక్ టెక్నాలజీతో జావెలిన్ మిస్సైళ్లు పనిచేస్తాయని వివరించారు. శత్రు దేశాల ట్యాంకులు, బంకర్లకు చెక్ పెట్టేలా భయానక టెక్నాలజీ అందుబాటులోకి వస్తుందని చెప్పుకొచ్చారు. చైనా, పాకిస్థాన్ సరిహద్దుల్లో శత్రువుల ట్యాంకులు, బంకర్లు, సాయుధ వాహనాలను ధ్వంసం చేయడంలో ఈ ఆయుధాలు కీలక పాత్ర పోషిస్తాయని అమెరికా రాయబారి సెర్గియో గోర్ పేర్కొన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌కు మరో భారీ డిజిటల్ ప్రాజెక్ట్

**విశాఖ కేంద్రంగా గూగుల్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్**

అమరావతి,ఆగస్ట్28 ఆంధ్రప్రదేశ్‌కు మరో భారీ డిజిటల్ ప్రాజెక్ట్ దక్కింది. ముంబై, చెన్నై తర్వాత దేశంలో మూడో అతిపెద్ద డిజిటల్ ల్యాండింగ్ హబ్‌గా ఏపీ అవతరించనుంది. సముద్రగర్భ ఇంటర్నెట్ కేబుల్స్ నిర్మాణంలో గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి టెక్ దిగ్గజాలు భాగస్వామ్యం కానున్నాయి. విశాఖపట్నం కేంద్రంగా గూగుల్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్‌తో పాటు ఏఐ ఫెసిలిటీ అందుబాటులోకి రానుంది. మైక్రోసాఫ్ట్, లైట్‌స్టార్మ్, సింగ్‌టెల్ భాగస్వామ్యంతో సుమారు 3,600 కిలోమీటర్ల పొడవైన సముద్రగర్భ కేబుల్ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు. ఈ కేబుల్ ద్వారా విశాఖపట్నానికి సింగపూర్, ఆగ్నేయాసియా ప్రాంతాలతో నేరుగా కనెక్టివిటీ ఏర్పడనుంది. 2029 ఆఖరు నాటికి మైక్రోసాఫ్ట్-లైట్‌స్టార్మ్ సముద్రగర్భ ఇంటర్నెట్ కేబుల్ నెట్‌వర్క్ అందుబాటులోకి రానుంది. మచిలీపట్నం-హైదరాబాద్-ముంబై, చెన్నై-హైదరాబాద్-ముంబై మార్గాల్లో కొత్త అంతర్గత డిజిటల్ ÷బైర్ నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేయనున్నారు. దీంతో విశాఖపట్నం అంతర్జాతీయ డిజిటల్ గేట్‌వేగా మారే అవకాశం ఉంది. విశాఖపట్నం కేంద్రంగా గూగుల్ 'అమెరికా-ఇండియా కనెక్ట్' సబ్‌సీ కేబుల్‌ను ఏర్పాటు చేయనుంది. విశాఖ గూగుల్ సెంటర్‌లో పవర్-హంగ్రీ ఏఐ మోడల్స్ కంటే ఏఐ ఇన్ఫరెన్సింగ్, క్లౌడ్ సేవలకే మొగ్గు చూపనున్నట్లు తెలుస్తోంది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా విశాఖ ఫెసిలిటీలో పునరుత్పాదక విద్యుత్, ఎయిర్ కూలింగ్ టెక్నాలజీలను గూగుల్ ఉపయోగించుకునే అవకాశం ఉంది. పశ్చిమాసియాలో కొనసాగుతున్న రాజకీయ అశాంతి నేపథ్యంలో సురక్షిత డిజిటల్ కారిడార్‌గా భారత తూర్పు తీరం రూపుదిద్దుకోనుంది.

## బిసి, ఇబిసి విద్యార్థులకు చేయూత

- విదేశీ విద్యకోసం తెలంగాణ ప్రభుత్వం ఆర్థిక సాయం
- సెప్టెంబర్ 1 నుంచి 30 వరకు దరఖాస్తులను స్వీకరణ

హైదరాబాద్,ఆగస్ట్28: విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే బీసీ, ఈబీసీ విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త అందించింది. మహాత్మా జ్యోతిబా పూలే ఓవర్సీస్ విద్యానిధి పథకం కింద దరఖాస్తులను ఆహ్వానించింది. ఈ విడతలో మొత్తం 350 మంది విద్యార్థులను ఎంపిక చేయనున్నారు. ఇందులో 250 మంది బీసీ విద్యా ర్థులు, 100 మంది ఈబీసీ విద్యార్థులకు అవకాశం కల్పించనున్నారు. సెప్టెంబర్ 1 నుంచి 30వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. అర్హత కలిగిన విద్యార్థులు నిర్ణీత గడువులోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం సూచించింది. దరఖాస్తులను తెలంగాణ ఈ-పాస్ వెబ్‌సైట్ ద్వారా సమర్పించాల్సి ఉంటుంది. ఈ పథకం ద్వారా విదేశాల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్, పీహెచ్‌డీ వంటి ఉన్నత విద్యా కోర్సులను అభ్యసించేందుకు అర్హులైన విద్యార్థులకు అవకాశం లభిస్తుంది. ఈ పథకానికి దరఖాస్తు చేసుకునే విద్యార్థుల కుటుంబ వార్షిక ఆదాయం రూ.5 లక్షల్లోపు ఉండాలి. దరఖాస్తుదారుల వయస్సు 35 సంవత్సరాల్లోపు ఉండాలి. విద్యార్థులు తమ గ్రాడ్యుయేషన్‌లో కనీసం 60 శాతం మార్కులు సాధించి ఉండాలి. జిఆర్ఇ, జిమాట్ స్కోర్‌తో పాటు టోఫెల్ తదితర పరీక్షల్లో అవసరమైన స్కోర్ సాధించి ఉండాలి. విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించాలనే లక్ష్యం ఉన్న బీసీ, ఈబీసీ విద్యార్థులకు మహాత్మా జ్యోతిబా పూలే ఓవర్సీస్ విద్యానిధి మంచి అవకాశాన్ని అందిస్తోంది.

## సర్ నోటీసులపై పంచాయితీల్లో విచారణ

ఆదిలాబాద్,ఆగస్ట్28: ఆదిలాబాద్ జిల్లా దస్తూరాబాద్ మండలంలో సర్ పక్రియలో భాగంగా నోటీసులు అందిన ఓటర్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తహసీల్దార్ యాదవ్‌రావు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఈనెల 29 నుంచి వచ్చే నెల 19వ తేదీ వరకు ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో విచారణ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. నోటీసులు అందుకున్న ఓటర్లు తమకు కేటాయించిన విచారణ తేదీన ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయానికి హాజరై సరైన ధ్రువీకరణ పత్రాలను సమర్పించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ సూచించిన 12 రకాల ధ్రువీకరణ పత్రాల్లో ఏదో ఒకదాన్ని సమర్పిస్తే సరిపోతుందని తెలిపారు. మండలంలో మ్యాపింగ్ కాని ఓటర్లు 372 మంది ఉండగా, పేర్లు, చిరునామాల్లో తప్పులు ఉన్న ఓటర్లు 2,976 మంది ఉన్నట్లు తహసీల్దా ర్ వివరించారు. మొత్తం 3,348 మంది ఓటర్లకు నోటీసులు అందజేయ నున్నట్లు తెలిపారు. ఓటర్లు నిర్ణీత గడువులోగా విచారణకు హాజరై అవసరమైన ధ్రువీకరణ పత్రాలు సమర్పించాలని కోరారు.

## గోదావరిఖనిలో మృత్యుంజయ హోమం

గోదావరిఖని,ఆగస్ట్28 రాఖీ పూర్ణిమ పర్వదినం పురస్కరించుకొని లోక కల్యాణార్థం గోదావరిఖని మార్కండేయ కాలనీలో గల శ్రీ మార్కండేయ శివాలయం ఆవరణలో మృత్యుంజయ హోమం నిర్వహించారు. ప్రతి ఏటా రాఖీ పౌర్ణమి రోజున మార్కండేయుడి సన్నిధిలో జరిగే ప్రత్యేక ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆలయ ప్రధాన అర్చకులు చిగురాల రాఘవాచార్యులు మంత్రోచ్ఛారణల మధ్య రక్షాబంధన, యజ్ఞోపవీత దారణ, గణపతి, నవగ్రహ, మార్కండేయ పూజలతోపాటు మృత్యుంజయ హోమంను అత్యంత వైభవంగా నిర్వహించారు. పద్మశాలీ కులస్థులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. శివాలయ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మంచికట్ల భిక్షపతి ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో 47వ డివిజన్ కార్పొరేటర్ దాసరి సాంబమూర్తి, వంగ వీరస్వామి, రాజమల్లు, గడ్డం జానకీరాం, కానుగంటి నారాయణ, అధిక సంఖ్యలో పద్మశాలీలు పాల్గొన్నారు.

# పూల మొక్కల స్థానంలో ముళ్లకంపలు





- ఇదేనా డివైడర్ సుందరీకరణ?
- వర్ధన్నపేట--జఫర్గడ్ రహదారిపై ప్రమాదకరంగా పెరిగిన పిచ్చి మొక్కలు..
- పట్టించుకోని మున్సిపల్ అధికారులు!

**వర్ధన్నపేట ప్రతినిధి , ఆగస్టు 28,(తరంగాలు):** వాహనదారులకు ఆహ్లాదకరమైన ప్రయాణాన్ని అందించాల్సిన రహదారి డివైడర్లు ప్రస్తుతం పిచ్చి మొక్కలు, ముళ్లకంపలు, పొదలకు నిలయాలుగా మారాయి. వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని జఫర్గడ్ వెళ్లే ప్రధాన రహదారిపై నిర్మించిన డివైడర్లలో పూల మొక్కలు, అందమైన మొక్కల స్థానంలో విచ్చలవిడిగా పెరిగిన ముళ్ల చెట్లు దర్శనమిస్తున్నాయి.అందం కోసం నిర్మించిన డివైడర్లు.. ప్రమాదాలకు అడ్డాలుగా మారుతున్నాయా?రహదారి మధ్యలో ఏర్పాటు చేసిన డివైడర్లను పట్టణ సుందరీకరణలో భాగంగా పూల మొక్కలు, అలంకార మొక్కలతో ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాల్సి ఉండగా,
నిర్వహణ లోపంతో అవి పిచ్చి మొక్కలకు నిలయాలుగా మారుతున్నాయి. కొమ్మలు రోడ్డువైపు విస్తరించి వాహనదారులకు తగులుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు వచ్చే వాహనాలకు దూరంగా వెళ్లే క్రమంలో డివైడర్ వైపు వెళ్లాల్సి వచ్చినప్పుడు ముళ్లకంపలు, పొదల కొమ్మలు తగిలే ప్రమాదం ఉందని చెబుతున్నారు. వాటిని తప్పించుకునే ప్రయత్నంలో వాహనాల అదుపు తప్పి కిందపడే పరిస్థితులు ఏర్పడుతున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు.

ఫొటోలకు సుందరం.. నిర్వహణలో మాత్రం శూన్యం!

డివైడర్లు నిర్మించిన సమయంలో పట్టణ సుందరీకరణకు పెద్దపీట వేస్తామని చెప్పినా, ప్రస్తుతం పరిస్థితి అందుకు పూర్తి భిన్నంగా ఉందని ప్రజలు విమర్శిస్తున్నారు. మొక్కలు నాటడం మాత్రమే కాదు.. వాటి సంరక్షణ, క్రమం తప్పకుండా కత్తిరించడం కూడా అధికారుల బాధ్యతే అని పట్టణ ప్రజలు అంటున్నారు.
పెరిగిపోయిన ముళ్లకంపలు రహదారిపైకి విస్తరించడంతో వాహనదారుల దృష్టికి ఆటంకం కలగడమే కాకుండా, రాత్రి వేళల్లో మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది.

అధికారులు స్పందించాలి.. ప్రమాదం జరిగే వరకు వేచి చూడొద్దు!

ఇప్పటికైనా సంబంధిత మున్సిపల్ అధికారులు స్పందించి డివైడర్లలో పెరిగిన పిచ్చి మొక్కలు, ముళ్లకంపలను వెంటనే తొలగించాలని, రహదారిపైకి విస్తరించిన కొమ్మలను కత్తిరించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. అనంతరం డివైడర్లలో తగిన పూలు, అలంకార మొక్కలను నాటి నిరంతర నిర్వహణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు."ప్రమాదం జరిగిన తర్వాత చర్యలు తీసుకోవడం కంటే.. ప్రమాదం జరగకముందే అధికారులు మేల్కొనాలి" అంటూ వర్ధన్నపేట ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

# ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు రాఖీలు కట్టిన మహిళా నేతలు









**హన్మకొండ ప్రతినిధి, ఆగస్టు 28,తరంగాలు** : హన్మకొండ సుబేదారిలోని వర్ధన్నపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం రాఖీ పౌర్ణమి సంబరాలు ఘనంగా జరిగాయి. వర్ధన్నపేట ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు కు పలువురు మహిళా నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే కు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. దీంతో నాయకులు రాఖీలు కట్టారు. నియోజకవర్గం నుండి వివిధ ప్రాంతాలు నుంచి తరలివచ్చిన మహిళా పార్టీ కార్యాలయంలో సందడి నెలకొంది.రాఖీ పౌర్ణమి సందర్భంగా తరలివచ్చిన పార్టీ మహిళా నేతలు ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు కు రాఖీలు కట్టి స్వీట్లు కూడా తినిపించి తమ అభిమానాన్ని చాటుకున్నారు.తనకు ఆప్యాయంగా రాఖీలు కట్టిన మహిళలకు రాఖీ పౌర్ణమి శు భాకాంక్షలు తెలిపారు.వారికి బహుమతిగా చీరలను అందజేశారు. వారితో కాసేపు ఆత్మీయంగా మాట్లాడి, కుటుంబ సభ్యుల క్షేమ సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు.నియోజకవర్గంలోని ప్రతి అక్కాచెల్లెమ్మ ఆనందంగా, సురక్షితంగా ఉండాలని, వారి కుటుంబాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఎమ్మెల్యే నాగరాజు ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలతో పాటు టిపిసిసి లీగల్ సెల్ వైస్ ప్రెసిడెంట్ నిమ్మాని శేఖర్ రావు, తదితరులు ఉన్నారు.








## రాఖీ పండుగ వేళ కన్నీటి జ్ఞాపకం

- ఏడేళ్ల క్రితం దూరమైన అన్న చిత్రపటానికి రాఖీ కట్టి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్న చెల్లెలు



**వర్ధన్నపేట ప్రతినిధి, ఆగస్టు 28,తరంగాలు :** రాఖీ పౌర్ణమి పండుగ అంటే అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక. అయితే కొందరి జీవితాల్లో ఆ పండుగ ఆనందంతో పాటు తీరని విషాదాన్ని కూడా మోసుకొస్తుంది. అలాంటి హృదయవిదారక దృశ్యమే ఇది.ఏడేళ్ల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ గొడిశాల శ్రీనివాస్ కుమారుడు గొడిశాల రామ్ సాయి మృతి చెందారు. అన్నను కోల్పోయిన బాధను గుండెల్లో దాచుకున్న ఆయన చెల్లెలు లక్ష్మీ గాయత్రి, ఈ రాఖీ పండుగ సందర్భంగా అన్న జ్ఞాపకాలను తలుచుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు.జీవించి ఉన్నప్పుడు ప్రతి రాఖీ పండుగకూ అన్న చేతికి ప్రేమగా రాఖీ కట్టిన చెల్లెలు.. ఇప్పుడు అదే రాఖీని అన్న చిత్రపటానికి కట్టి తన ఆత్మీయతను చాటుకున్నారు. చిత్రపటం ముందు నిల్చొని రామ్ సాయితో గడిపిన చిన్ననాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ కన్నీటి పర్యంతమయ్యారు.అన్న ఇక తిరిగి రాడని తెలిసినా.. అన్నతో తన బంధం మాత్రం ఎప్పటికీ తన హృదయంలోనే ఉంటుందని లక్ష్మీ గాయత్రి భావోద్వేగంతో గుర్తు చేసుకున్నారు. రాఖీ దారం చేతికి కట్టలేకపోయినా, ఆ దారంతో ముడిపడిన ప్రేమ మాత్రం కాలంతో పాటు చెరిగిపోదని ఈ ఘటన మరోసారి చాటిచెప్పింది."రాఖీ కట్టేది చేతికి కాదు...అన్నాచెల్లెళ్ల బంధాన్ని కట్టేది హృదయాలకు.అన్న దూరమైనా... అతని జ్ఞాపకాలు మాత్రం జీవితాంతం చెల్లెలి గుండెల్లోనే ఉంటాయి." రామ్ సాయి జ్ఞాపకాల్లో లక్ష్మీ గాయత్రి కట్టిన ఈ రాఖీ.. అన్నాచెల్లెళ్ల అనుబంధానికి కన్నీటి నివాళిగా నిలిచింది.

## మాసాని మరియ చిత్రపటానికి మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య నివాళి



**ఏనుగల్లు, ఆగస్టు 28, తరంగాలు** :మాసాని మరియ చిత్రపటానికి మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య నివాళులర్పించారు. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం ఏనుగల్లు గ్రామానికి చెందిన మాసాని యాకూబ్ సతీమణి మాసాని మరియ ఆకస్మికంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య ఏనుగల్లు గ్రామానికి చేరుకుని మాసాని మరియ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం మాసాని మరియ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రెవల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్తో పాటు పలువురు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ సత్య శారద కు శుభాకాంక్షలు తెలిపిన డీసీసీ అధ్యక్షుడు అయూబ్



అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా జరుపుకునే రాఖీ పౌర్ణమి సందర్భంగా వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ మహిళలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వరంగల్ వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సత్యశారదను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయూబ్ మర్యాదపూర్వకంగా కలిసి స్వీట్ అందజేసి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ సత్య శారద, జిల్లా అధ్యక్షుడు అయూబ్ కు రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా అయూబ్ మాట్లాడుతూ, అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమ, ఆత్మీయత, అనురాగానికి రాఖీ పౌర్ణమి ప్రతీకగా నిలుస్తుందని, ప్రతి సోదరుడు తన సోదరీమణులకు అండగా నిలవాలని అన్నారు. సమాజంలో మహిళలకు గౌరవం, భద్రత, సమాన అవకాశాలు కల్పించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని ఆకాంక్షించారు.సోదరీమణులతో రక్షాబంధనం కట్టించుకున్న సోదరులందరూ తమ తమ రంగాల్లో విజయాలు సాధించి, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా మహమ్మద్ అయూబ్ ఆకాంక్షించారు.



ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీపాద సతీష్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆడపడుచుల ప్రేమాభిమానాలతో పులకించిన

# "సమ్మయ్య గౌడ్ నివాసం"




### రాఖీ పౌర్ణమి వేడుకల్లో వెల్లువెత్తిన అన్నాచెల్లెలు అనుబంధం..

### ఆడబిడ్డలే అండగా సమ్మన్నకు ఉండగా... ఆపదలో అండగా ఉన్న సమ్మన్నకు ఆత్మబంధువుగా మారిన అక్కాచెల్లెళ్లు

***కేసముద్రం ప్రతినిధి, ఆగస్టు 28,తరంగాలు :*** రాఖీ పౌర్ణమి అంటే కేవలం చేతికి రాఖీ కట్టే పండుగ కాదు.. అన్నాచెల్లెళ్ల మధ్య ఉన్న ఆత్మీయత, ఆప్యాయత, నమ్మకం, జీవితాంతం ఒకరికొకరు అండగా నిలిచే అనుబంధానికి ప్రతీక. అలాంటి పవిత్రమైన బంధానికి కేసముద్రంలో రాఖీ పౌర్ణమి వేడుకలు అద్దం పట్టాయి.కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సమ్మయ్య గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ చిలువేరు సమ్మి గౌడ్ నివాసంలో నిర్వహించిన రాఖీ పౌర్ణమి వేడుకలకు నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో ఆడపడుచులు తరలివచ్చారు. సుమారు 800 మంది మహిళలు ఉత్సాహంగా పాల్గొని సమ్మయ్య గౌడ్‌కు రాఖీలు కట్టి తమ సోదర ప్రేమను చాటుకున్నారు.ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం... కన్నీటి కడలిలో ఉన్నవారికి ఓదార్పునివ్వడం... కష్టాల్లో ఉన్న కుటుంబాలకు 'నేనున్నానంటూ' భరోసా కల్పించడం... ఇవన్నీ మాటల్లో చెప్పేవి కాదు.. చేతల్లో చూపించేవి. అలాంటి సేవా తత్వానికి ప్రతిరూపంగా నిలుస్తున్నారు కేసముద్రం మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్.కేసముద్రం మండలంలో ఎక్కడ ఎవరికీ ఏ కష్టం వచ్చినా తనకు చేతనైన సహాయాన్ని అందిస్తూ ముందుకు సాగుతున్నారు. ముఖ్యంగా ఆపదలో ఉన్న అక్కా చెల్లెళ్లకు ఆత్మబంధువుగా, కుటుంబ సభ్యుడిలా అండగా నిలుస్తూ వారి కష్టాల్లో పాలుపంచుకుంటున్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సాయం చేయడంతో పాటు, అవసరమైన వేళల్లో మానవతా దృక్పథంతో స్పందిస్తూ తన సేవా ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నారు.

### కష్టంలో ఉన్నవారికి కొండంత ధైర్యం

సాయం కోసం ఎవరు తనను ఆశ్రయించినా సమస్యను తన సమస్యగా భావించే సమ్మయ్య గౌడ్... 'నాకు చేతనైనంత చేస్తాను' అనే సేవా భావంతో ముందుకు సాగుతున్నారు. ఆపదలో ఉన్న వారికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ, వారి ముఖాల్లో చిరునవ్వు చూడటమే తనకు సంతృప్తినిచ్చే విషయమని చెబుతున్నారు.

### బంధాలకు అతీతంగా... మానవత్వమే బంధంగా

రక్త సంబంధాలు లేకపోయినా ఆపదలో అండగా నిలిచే వ్యక్తినే నిజమైన ఆత్మబంధువుగా భావిస్తారు. ఆ మాటకు నిదర్శనంగా సమ్మయ్య గౌడ్ నిలుస్తున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా మహిళలు, అక్కా చెల్లెళ్ల సమస్యల పట్ల సానుభూతితో స్పందిస్తూ వారికి ధైర్యం చెప్పడం, అవసరమైన సహాయం అందించడం ఆయన సేవా తీరుకు ప్రత్యేక గుర్తింపును తెచ్చింది.

### సేవే లక్ష్యం... మానవత్వమే మార్గం

పదవులు, ప్రచారం కోసం కాకుండా తనకు తోచిన రీతిలో సమాజానికి సేవ చేయాలనే సంకల్పంతో సమ్మయ్య గౌడ్ ముందుకు సాగుతున్నారని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఒకరి కష్టాన్ని తీర్చడం ద్వారా ఆ కుటుంబానికి కలిగే ఆనందమే తనకు అసలైన గుర్తింపు అని భావిస్తూ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు.కేసముద్రం మండలంలో "ఆపదలో నేనున్నానంటూ" భరోసా ఇచ్చే వ్యక్తిగా సమ్మయ్య గౌడ్ పేరు వినిపిస్తోంది. కష్టాల్లో ఉన్నవారికి కొండంత ధైర్యంగా, కన్నీటి వేళ ఓదార్పుగా నిలుస్తూ సాగుతున్న ఆయన సేవా ప్రస్థానం మరెందరికో స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది.

### "మీ ప్రేమే నా బలం.. మీ ఆశీర్వాదమే నా సంపద"

ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ.. రాఖీ కట్టిన ప్రతి ఆడపడుచు తనకు ఒక కుటుంబ సభ్యురాలేనని అన్నారు. తనపై చూపుతున్న ప్రేమాభిమానాలు, నమ్మకం తనకు మరింత బాధ్యతను పెంచుతున్నాయని తెలిపారు."రాఖీ ఒక దారం మాత్రమే కాదు.. అది ప్రేమకు, నమ్మకానికి, ఆత్మీయతకు ప్రతీక. నా ఆడపడుచులు నాపై చూపిస్తున్న ఈ ప్రేమను జీవితాంతం గుండెల్లో పెట్టుకుంటాను. మీ కష్టాల్లో అండగా నిలవడం నా బాధ్యతగా భావిస్తాను. ఎల్లవేళలా మీ ప్రేమ, ఆశీర్వాదం నాకు ఉండాలి. మీ ఆనందంలో నా ఆనందాన్ని, మీ బాధలో నా బాధ్యతను చూసుకుంటాను" అని సమ్మయ్య గౌడ్ భావోద్వేగంతో అన్నారు.సుమారు 800మంది ఆడపడుచుల రాకతో సమ్మయ్య గౌడ్ నివాసం రాఖీల రంగులతోనే కాదు.. ప్రేమ, ఆప్యాయతలు, అనురాగాలు, ఆశీర్వాదాలతో నిండిపోయింది. ఒకవైపు రాఖీల సందడి.. మరోవైపు అన్నాచెల్లెళ్ల ఆత్మీయ పలకరింపులతో ఆ ప్రాంగణం ఒక కుటుంబం కలిసినట్టుగా కనిపించింది.























# కోహ్లీ ఆడి ఉంటే ఫలితం మరోలా ఉండేది

**మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్ సూచన**

శ్రీలంకతో రెండో టెస్ట్‌లో టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఆడి ఉంటే ఫలితం మరోలా ఉండేదని మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్ అన్నాడు. కోహ్లీ తన దూకుడైన స్వభావంతో ఆటగాళ్లను ఉత్తేజరిచేవాడని తెలిపాడు. కొలంబో వేదికగా గురువారం ముగిసిన రెండో టెస్ట్‌లో సోనాల్ దినుషా అజేయ శతకంతో శ్రీలంక ఓటమి నుంచి గట్టెక్కిన సంగతి తెలిసిందే. సునాయసంగా గెలవాల్సిన ఈ మ్యాచ్‌ను భారత్ చేజేతులా డ్రా చేసుకుంది. ఆఖరి రోజు ఆటలో నలుగురు బ్యాటర్లను ఔట్ చేయలేక మూల్యం చెల్లించుకుంది. ఈ మ్యాచ్ ఫలితంపై తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన కైఫ్.. కోహ్లీ ఉండి ఉంటే అతను అరుస్తూ ఆటగాళ్లను అప్రమత్తం చేసేవాడని చెప్పుకొచ్చాడు.'టెస్ట్ క్రికెట్ ఆడటం అందరికీ చాయ్ తాగినంత ఈజీ కాదు బాస్. ఇది చాలా సుదీర్ఘమైన ఆట. ఈ ఫార్మాట్‌లో నిరంతరం బౌలింగ్ చేస్తూనే ఉండాలి. ఒకవేళ ఈ మ్యాచ్ విరాట్ కోహ్లీ ఆడి ఉంటే.. అతను నిరంతరం అరుస్తూ జట్టును అప్రమత్తంగా ఉంచేవాడని నాకు అనిపించింది. కొన్ని సందర్భాల్లో మనం 'బౌలింగ్ చేస్తూ ఉంటే చాలు.. అదే జరుగుతుంది. బంతి చాలా టర్న్ అవుతోంది. దానంతట అదే వికెట్ పడుతుందిలే' అని అనుకుంటూ మ్యాచ్‌ను తేలిగ్గా తీసుకున్నామేమో అనిపించింది. భారత్ స్వయంగా సృష్టించుకున్న అవకాశాలు చాలా తక్కువ. మన ఆటగాళ్ల ఎనర్జీ లెవెల్స్ కూడా చాలా తక్కువగా కనిపించాయి. అందుకే విరాట్ కోహ్లీ ఈ మ్యాచ్ ఆడి ఉంటే ఫలితం మరోలా ఉండేదని నేను అనుకుంటున్నా.



ఎందుకంటే అతను 'కమాన్ సర్ఫరాజ్, కమాన్ జైస్వాల్' అంటూ ప్రతి ఒక్కరిలో ఉత్సాహాన్ని నింపేవాడు. అలాగే సోనాల్ దినూషాను కూడా వదిలేవాడు కాదు. తన స్లెడ్జింగ్‌తో రెచ్చగొట్టేవాడు. కానీ భారత్ ఆటగాళ్లు లాహిరు కుమారతో ఘర్షణకు దిగారు.'అని కైఫ్ అసహనం వ్యక్తం చేశాడు. సోనాల్ దినూషాను డీకోడ్ చేయడంలో భారత జట్టు పూర్తిగా విఫలమైందని కైఫ్ మండిపడ్డాడు. కవర్ డ్రైవ్ ఆడటంలో అతనికి ఇబ్బంది ఉన్నా.. ఆ దిశగా టీమిండియా బౌలింగ్ వ్యూహాలు కనిపించలేదన్నాడు. 'ప్రతీ బ్యాటర్‌కు ఏదో ఒక లోపం ఉంటుంది. ఆ లోపాన్ని కనుగొనడంలో భారత్ విఫలమైంది. నేను కేవలం శుభ్‌మన్ గిల్‌ను మాత్రమే నిందించడం లేదు. సోనాల్ దినుషా బలహీనతను పసిగట్టడంలో బౌలింగ్ విభాగంతో పాటు కోచింగ్ సిబ్బంది దారుణంగా విఫలమైంది. అతనికి ఒక్క డ్రైవ్ షాట్ బాల్ కూడా వేయలేదు. తొలి ఇన్నింగ్స్‌లో సెంచరీ తర్వాత డ్రైవ్ బాల్‌తోనే సోనాల్ దినూషాను సారాన్ష్ జైన్ ఔట్ చేశాడు. కానీ ఈ విషయాన్ని భారత బౌలర్లు మరిచిపోయారు. మహమ్మద్ సిరాజ్ ఫుల్ బాల్ వేసినా అతను తెలివిగా వదిలేసాడు. అతను షాట్లు ఆడటానికి ఏ మాత్రం ఇష్టపడలేదు. దినూషాను లైట్ తీసుకోవడంతోనే విజయం చేజారింది'అని కైఫ్ చెప్పుకొచ్చాడు.

## గంభీర్‌పై మాజీ ఓపెనర్ సదగోపన్ రమేశ్ విమర్శలు

టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌పై మాజీ ఓపెనర్ సదగోపన్ రమేశ్ విమర్శలు గుప్పించాడు. శ్రీలంకతో రెండో టెస్ట్ డ్రా కావడంతో గౌతమ్ గంభీర్ ముఖం చాటేసాడని మండిపడ్డాడు. భారత్‌కు ప్రతికూల ఫలితాలు ఎదురైనప్పుడల్లా గౌతమ్ గంభీర్ మీడియాకు దూరంగా ఉంటాడని, యువ ఆటగాళ్లకు ఆ బాధ్యతలు అప్పగిస్తాడని ఆరోపించాడు.భారత్ విజయం సాధించినప్పుడే మీడియా సమావేశంలో పాల్గొని ప్రగల్భాలు పలుకుతాడని విమర్శించాడు. శ్రీలంకతో తొలి టెస్ట్ విజయానంతరం మీడియాతో మాట్లాడుతూ.. గంభీర్ చేసిన వ్యాఖ్యలను కూడా రమేశ్ తప్పుబట్టాడు. తొలి టెస్ట్ విజయానంతరం గంభీర్ మాట్లాడుతూ.. ప్రస్తుత భారత జట్టు సంధి దశలో ఉందని చెప్పాడు. 'ర్యాంకింగ్స్ ముఖ్యం కాదు. టెస్ట్‌ల్లో టీమిండియా ఏ మాత్రం ఇబ్బంది పడటం లేదు. ఇంగ్లండ్ పర్యటన నుంచి మేం మెరుగైన ప్రదర్శనే చేశాం. హెడ్ కోచ్‌గా నా దృష్టిలో జట్టు పురోగతికి అంతిమ కొలమానం.. ర్యాంకింగ్స్, వ్యక్తిగత ప్రదర్శనల చుట్టూ ఉండే హడావిడి కాదు. జట్టు ట్రోఫీలు గెలవగలదా లేదా అన్నదే ముఖ్యం. ట్రోఫీలు గెలవడమే కోచ్‌గా నా పని. నేను పట్టించుకునేది, నమ్మేది కూడా అదొక్కటే. ఇతరుల అభిప్రాయాలు, ఇష్టాలతో నాకు పనిలేదు.' అని గంభీర్ స్పష్టం చేశాడు. ఈ వ్యాఖ్యలను గుర్తు చేసిన రమేశ్.. ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానం సాధించకుండా డబ్ల్యూటీసీ టైటిల్ ఎలా గెలుస్తారని ప్రశ్నించాడు. 'తొలి టెస్ట్ విజయం తర్వాత గంభీర్ మీడియా సమావేశంలో పాల్గొన్నాడు. భారత్ విజయం సాధిస్తేనే అతను మీడియాతో మాట్లాడుతాడనే విషయం అందరికి తెలుసు. ఓడితే ఇతరులను పంపిస్తాడు. ర్యాంకింగ్స్ ముఖ్యం కాదని, టెస్ట్‌లో భారత్ ఇబ్బంది పడటం లేదని అంటాడు. ఇలా ఎలా చెబుతాడు. ర్యాంకింగ్స్‌లో మెరుగైన స్థానంలో ఉంటేనే వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు అర్హత సాధించగలం. అలాగే రెడ్ బాల్ క్రికెట్‌లో భారత్ తడబడుతోందని యావత్ ప్రపంచానికి తెలుసు. నిద్రపోతున్న వారిని లేపవచ్చు. కానీ నిద్ర నటిస్తున్నవారిని ఎప్పటికీ లేపలేం. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను భారత్ గెలుస్తుందని నేను అనుకోవడం లేదు. అసలు ఫైనల్ చేరుతుందనే గ్యారెంటీ కూడా నాకు లేదు.'అని సదగోపన్ రమేశ్ విమర్శించాడు. డబ్ల్యూటీసీ 2027 సైకిల్‌లో భారత్ ఇంకా 7 టెస్ట్‌లు ఆడాలి. ఇందులో భారత్ కనీసం 7 లేదా 6 మ్యాచ్‌లు గెలవాలి. ఒక్క మ్యాచ్‌లో కూడా ఓడిపోవద్దు. అప్పుడే భారత్ డబ్ల్యూటీసీ ఫైనల్ చేరగలదు. భారత్ తమ తదుపరి టెస్ట్ సిరీస్‌లను న్యూజిలాండ్, ఆస్ట్రేలియాతో ఆడనుంది. న్యూజిలాండ్ పర్యటనలో రెండు టెస్ట్‌లు, సొంతగడ్డపై ఆస్ట్రేలియాతో 5 టెస్ట్‌లు ఆడాల్సి ఉంది.



## ప్యారడైజ్ నుంచి నేడు యెష నాగుల పాట విడుదల

టాలీవుడ్ నేచురల్ స్టార్ నాని హీరోగా, శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కుతున్న మోస్ట్ అంటెసిపేటెడ్ పాన్ ఇండియా మూవీ 'ది ప్యారడైజ్' సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలున్నాయి. తాజాగా ఈ చిత్రానికి సంబంధించి మేకర్స్ ఒక క్రేజీ అప్‌డేట్ ఇచ్చారు. ఈ సినిమాలోని రెండో సింగిల్ డిజిటల్ లాంచ్‌కు రంగం సిద్ధమైంది. 'యెష నాగుల' అంటూ సాగే ఈ పాటను శనివారం అధికారికంగా విడుదల చేయనుండగా.. దానికి ముందుగా ఈరోజు సాయంత్రం ఈ సాంగ్‌ను అనిరుధ్ కన్సర్ట్‌లో పాడబోతున్నారు. మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్న ఈ పాటకు శ్యామ్ లిరిక్స్ అందించగా.. జంగి రెడ్డి, సందీప్ కుమార్ ఆలపించారు. అలాగే సందీప్ మాస్టర్ ఈ పాటకు కొరియోగ్రఫీ చేయడం విశేషం. ఇదిలా ఉంటే, ఈ చిత్రంలో మోహన్ బాబు, రాఘవ్ జుయల్, సోనాలీ కులకర్ణి, సంపూర్ణేష్ బాబు తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. భారీ బ్జడెట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా సెప్టెంబర్ 24, 2026న గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్లు మేకర్స్ ఇప్పటికే ఖరారు చేశారు.



## 18న వస్తోన్న అనుమాన పక్షి




డిజె టిల్లు'తో సెన్సేషనల్ డెబ్యూను అందుకున్న దర్శకుడు విమల్ కృష్ణ రెండో సినిమా 'అనుమాన పక్షి'. రాగ్ మయూర్ హీరోగా ఈ సినిమాను రాజీవ్ చిలక, రాజేశ్ జగ్తియాని, హీరాచంద్ దండ్ నిర్మించారు. తొలి చిత్రం తరహాలోనే ఈ సినిమానూ యునిక్ కామెడీ ఎంటర్ టైనర్ గా విమల్ కృష్ణ తెరకెక్కించారు.తమ 'అనుమాన పక్షి' చిత్రం సెప్టెంబర్ 18న థియేటర్లలోకి రానుందని చిత్ర నిర్మాతలు అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా విడుదల తేదీని తెలియజేస్తూ ఓ ఆసక్తికరమైన పోస్టర్‌ను విడుదల చేశారు. సినిమా విభిన్నమైన టోన్‌తో పాటు హీరో విచిత్రమైన ఆలోచనా విధానాన్ని ఈ పోస్టర్ ప్రజెంట్ చేస్తోంది. రాగ్ మయూర్ సంప్రదాయ దుస్తుల్లో చేతిలో రైఫిల్ పట్టుకుని కనిపిస్తున్నారు. ఆయన పక్కనే ఉన్న బ్లాక్‌బోర్డుపై 'డౌట్స్ అండర్ ఇన్వెస్టిగేషన్' అనే టైటిల్‌తో జీవితం, విధి, కర్మ, దేవుడి ఎ÷-లానింగ్స్ కు సంబంధించిన ఆసక్తికరమైన ప్రశ్నలను పొందుపరిచారు.


## దూసుకుపోతున్న ఇరుముడి

**గ్రామీణ ప్రాంతాల్లో భారీగా టిక్కెట్ల అమ్మకం**




మాస్ మహారాజా రవితేజ నటించిన యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ఇరుముడి' బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతూ మరో అరుదైన ఘనతను తన ఖాతాలో వేసుకుంది. విడుదలైనప్పటి నుంచి వరుసగా రికార్డులు సృష్టిస్తున్న ఈ చిత్రం తాజాగా ఆన్‌లైన్ టికెట్ విక్రయాల్లో సరికొత్త మైలురాయిని చేరుకుంది. ప్రముఖ టికెటింగ్ ఎ÷-లాట్‌ఫార్మ్‌లైన బుక్‌మైషో, డిస్ట్రిక్ట్ యాప్స్ ద్వారానే 'ఇరుముడి'కి 55 లక్షలకు పైగా టికెట్లు అమ్ముడయ్యాయి. ఒక ప్రాంతీయ చిత్రానికి ఈ స్థాయిలో టికెట్ సేల్స్ నమోదు కావడం ట్రేడ్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.రవితేజ మాస్ అప్పీల్, ఎమోషనల్ డ్రామా, యాక్షన్ ఎపిసోడ్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటుండటంతో థియేటర్లలో ప్రేక్షకుల రద్దీ కొనసాగుతోంది. ఫ్యామిలీ ఆడియన్స్ నుంచి మాస్ ప్రేక్షకుల వరకు అన్ని వర్గాల నుంచి మంచి ఆదరణ లభిస్తుండటంతో సినిమా కలెక్షన్ల పరంగా కూడా దూసుకుపోతోంది. బాక్సాఫీస్ వద్ద ఇప్పటికే బ్లాక్‌బస్టర్‌గా నిలిచిన 'ఇరుముడి' ఇప్పుడు టికెట్ విక్రయాల్లోనూ తన సత్తా చాటుతూ కొత్త రికార్డులను లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం చిత్రానికి ఉన్న జోరు చూస్తుంటే రాబోయే రోజుల్లో మరిన్ని మైలురాళ్లు అందుకోవడం ఖాయమనే అభిప్రాయం ట్రేడ్ వర్గాల్లో వ్యక్తమవుతోంది.

## నేడు కింగ్ 100 టైటిల్ గ్లింప్స్ విడుదలకు సిద్ధం



టాలీవుడ్ కింగ్ అక్కినేని నాగార్జున పుట్టినరోజు సందర్భంగా ఆయన కెరీర్‌లో వందో మైలురాయిగా నిలుస్తున్న ప్రతిష్టాత్మక 'కింగ్ 100' సినిమాకు సంబంధించిన అదిరిపోయే అప్‌డేట్ వచ్చేసింది. యువ దర్శకుడు రా. కార్తీక్ దర్శకత్వంలో అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌పై ఈ చిత్రం అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతోంది. ఇక ఈ ప్రాజెక్ట్‌కు రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. నాగార్జున పుట్టినరోజు కానుకగా ఆగస్టు 29 ఉదయం 9 గంటలకు 'కింగ్ 100' సినిమాకు సంబంధించిన టైటిల్ గ్లింప్స్ విడుదల చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఫాస్టెన్ యువర్ సీట్‌బెల్ట్స్ రేపటి నుంచి కింగ్ ఆధిపత్యం మొదలవ్వబోతోంది అంటూ చిత్ర యూనిట్ సోషల్ మీడియాలో పంచుకున్న ఈ అనౌన్స్‌మెంట్ ప్రస్తుతం అక్కినేని అభిమానుల్లో భారీ అంచనాలను పెంచుతూ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది.

## రేస్-4 ప్రాజెక్టుకు అమీర్ గ్రీన్ సిగ్నల్



బాలీవుడ్ స్టార్ హీరో ఆమిర్ ఖాన్ చాలా రోజుల తర్వాత కొత్త ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. ప్రముఖ యాక్షన్ ఫ్రాంచైజీ 'రేస్' నాలుగో భాగంలో ఆయన నటించనున్నట్లు బాలీవుడ్ వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. 'రేస్ 4' స్క్రిప్ట్ ఆమిర్ ఖాన్‌కు బాగా నచ్చడంతో ఆయన ఈ ప్రాజెక్ట్‌ను చేయడానికి నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా, ఈ చిత్రానికి దర్శకత్వం వహించే బాధ్యతలను ప్రముఖ దర్శకుడు విజయ్ కృష్ణ ఆచార్యకు అప్పగించినట్లు సమాచారం. గతంలో ఆమిర్ ఖాన్, విజయ్ కృష్ణ ఆచార్య కాంబినేషన్‌లో వచ్చిన 'ధూమ్ 3' సినిమా భారీ విజయం సాధించిన విషయం తెలిసిందే. దీంతో ఈ ప్రాజెక్ట్‌ను విజయ్‌కి ఇవ్వబోతున్నట్లు సమాచారం. కాగా.. త్వరలోనే దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది.